


KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 202 గురువారం 23 జూలై 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar




## విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు

- ప్రతిపక్షాలపై రాజ్‌నాథ్ సింగ్ ఫైర్
- యువతను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్న రక్షణ మంత్రి
- యువతకు అన్యాయం జరగనివ్వబోమని రాజ్‌నాథ్ భరోసా
- విద్యార్థులు, యువత సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని హామీ
- చర్చ జరగాల్సిన వేదిక పార్లమెంటేనని వ్యాఖ్య
- ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను వీధుల్లో కాకుండా సభలో వెల్లడించాలని హితవు

# ఆరు వారాల గరిష్ఠానికి ముడి చమురు

- 95 డాలర్లు దాటిన బ్రెంట్ క్రూడ్
- అంతర్జాతీయ ఉద్రిక్తతలు, సరఫరా ఆందోళనలే కారణం
- ద్రవ్యోల్బణం, రవాణా ఖర్చులపై ప్రభావం చూపే అవకాశం
- ఒపెక్ దేశాల నిర్ణయాలపై ఆధారపడనున్న మార్కెట్ గమనం



## నీట్‌పై చర్చకు సిద్ధం



- రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకోవద్దు
- గతంలో కాంగ్రెస్, యూపీఏ హయాంలో ఎన్నో రాష్ట్రాల్లో పేపర్లు లీక్ జరిగాయన్న నడ్డా
- బెంగాల్, కర్ణాటకలోనూ ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని వ్యాఖ్య

### భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి

# ప్రధాని మోదీకి ఆహ్వానం

- భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాలని ప్రధాని మోదీకి ఆహ్వానం
- ఢిల్లీలో ప్రధాని మోదీతో సమావేశమైన సీఎం చంద్రబాబు
- భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాలని ప్రధానిని ఆహ్వానం
- ఆగస్టు 1న ప్రారంభోత్సవానికి వస్తానని చంద్రబాబు బృందానికి చెప్పిన ప్రధాని



**అమరావతి**

సీఎం చంద్రబాబు ఢిల్లీలో బిజీబిజీగా గడుపుతున్నారు. ప్రధాని మోదీ సహా పలువురు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. భోగా పురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి రావాలని ప్రధానికి సీఎం ఆహ్వానం పలికారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ సమస్యలపై కేంద్రమంత్రులతో చర్చించారు. గోదావరి – కావేరి అనుసం ధానంపై రాష్ట్రాలతో చర్చించాలని సీఎం కోరగా కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారు. ఆగస్టు 1న జరగ నున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తానని ప్రధాని చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలో విజయనగరం

- మిగతా3లో

# మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరెస్ట్

- వైఎస్సార్సీపీ శ్రేణుల ఆందోళన
- శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని నివాసంలో సీదిరి అప్పలరాజు అరెస్టు
- కుమారుడు చేసిన యాక్సిడెంట్ కేసును తప్పుదోవ పట్టించారని అభియోగం
- అసలు నిందితుడైన కొడుకును తప్పించి, మరొకరిని బలిచేసిన వైనం



**అమరావతి**

వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పోలీసులు అరెస్టు చేశారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు అప్పలరాజును అదుపులోకి తీసుకున్నారు. సీదిరి అరెస్ట్ విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ కార్యకర్తలు, ఆయన అనుచరులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పోలీసుల చర్యను వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగడంతో ఆయన ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇటీవల సీదిరి అప్పలరాజు

- మిగతా3లో



### 22-ఏ నిబంధన సరళీకృతం చేస్తూ

# కొత్త జీవో

- 5 రకాల భూములకు విముక్తి: మంత్రి అనగాని
- వెబ్‌ల్యాండ్‌లో అన్ని వివరాలు పొందుపరుస్తామన్న మంత్రి అనగాని
- పట్టా భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ 22-ఏలో ఉండేందుకు వీల్లేదని స్పష్టం
- ఏపీఎస్ఎఫ్‌సీ ఉన్న భూములనూ 22-ఏ నుంచి తొలగిస్తున్నట్లు పేర్కొన్న అనగాని

**అమరావతి**

వైఎస్సార్సీపీ హయాంలో పొరపాటున లేదా అక్రమంగా 22ఏ జాబితాలో చేర్చిన 5 రకాల భూములకు విముక్తి కల్పించా మని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్ర సాద్ తెలిపారు. 22ఏ నిబంధన సరళీకృ తం చేస్తూ కొత్త జీవో నేటి నుంచి అమలు చేస్తున్నట్లు చెప్పారు. 22ఏ నిర్వహణ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ పరిధిలో ఉంటుందని స్పష్టం చేశారు.

- మిగతా3లో

### తాగునీటి సమస్య రాకుండా

# ముందస్తు చర్యలు



- ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశం
- "తాగు నీటి సమస్యతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న పల్నాడు, ప్రకాశం ప్రాంతాల ప్రజలకు ఈ ప్రాజెక్టులు జీవనాధారం
- నిర్ణీత గడువులోపు ఈ రెండు ప్రాజెక్టులను పూర్తి చేసి, లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఇంటికీ తాగు నీటి సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలి

**అమరావతి**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికా రులను ఆదేశించారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధార పథకంలో భాగంగా పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాల పనులు నిర్ణీత గడువులోపు పూర్తి కావాలని ఆదేశించారు. మెగా వాటర్ గ్రిడ్

- మిగతా3లో



## 10 ఏళ్లలో 152 పేపర్ లీక్‌లు.. ఒక్కరికీ శిక్ష లేదు

- 7.5 కోట్ల విద్యార్థులు ప్రభావితమయ్యారని వ్యాఖ్య
- ఒక్క కేసులోనూ శిక్ష పడలేదని విమర్శ
- విద్యార్థుల డిమాండ్లు సమంజసమేనంటూ మద్దతు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
- ప్రధాని క్షమాపణ చెప్పాలని రాహుల్ పట్టు

# తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు



-మొదటిపేజీ తరువాయి

పథకాల పనుల పురోగతిపై గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో పవన్ సమీక్షించారు. పనుల పురోగతిని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వివరించారు. రూ. 1,290 కోట్ల అంచనా వ్యయంతో ప్రకాశం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో, 593 ఆవాసాలకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించిన ప్రకాశం మెగా వాటర్ గ్రిడ్ పథకానికి సంబంధించి ఇంటేక్ వెల్ నిర్మాణం పనులు 40 శాతానికి పైగా పూర్తయినట్లు అధికారులు తెలిపారు. 119 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి ప్లాంట్ పనులు, సంపులు, గ్రౌండ్ లెవల్ బ్యాలెన్స్? రిజర్వాయర్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పథకం కింద ఇప్పటి వరకు 53 కిలోమీటర్ల మేర పైపు లైన్ల నిర్మాణం పూర్తి చేసినట్టు వివరించారు. అలాగే రూ. 1,200 కోట్లతో చేపట్టిన పల్నాడు వాటర్ గ్రిడ్ పథకంలో 152 కిలోమీటర్ల మేర పైపు లైన్ పనులు పూర్తయినట్లు చెప్పారు.

గడువులోపు పూర్తవ్వాలి

ఇన్ టేక్ వెల్స్, రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం పనులు కూడా పురోగతిలో ఉన్నట్టు తెలిపారు. ఇప్పటికే రూ. 95 కోట్లు విలువ చేసే పనులు పూర్తి చేసినట్టు తాగునీటి సరఫరా విభాగం అధికారులు వివరించారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "తాగు నీటి సమస్యతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న పల్నాడు, ప్రకాశం ప్రాంతాల ప్రజలకు ఈ ప్రాజెక్టులు జీవనాధారం. నిర్ణీత గడువులోపు ఈ రెండు ప్రాజెక్టులను పూర్తి చేసి, లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఇంటికీ తాగు నీటి సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలి. గ్రామాల మధ్య పైపు లైన్ల నిర్మాణం, అటవీ అనుమతులు లాంటి సమస్యలు ఉంటే తక్షణం పరిష్కరించాలి. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా నిర్మాణ కార్యకలాపాలను సాధ్యమైనంత వేగంగా చేయాలి" అని సూచించారు. ఆరోగ్యం పూర్తిగా కోలుకున్న తర్వాత పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తానని పవన్ తెలిపారు. జల్ జీవన్ మిషన్ పనుల్లో అలసత్వానికి తావివ్వొద్దని స్పష్టం చేశారు.

**పంచదార్ల కొండపై అక్రమ మైనింగ్.. సమగ్ర విచారణకు పవన్ ఆదేశం**

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని పంచదార్ల కొండ రెవెన్యూ భూముల్లో అక్రమ మైనింగ్‌పై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ విచారణకు ఆదేశించారు. ఈ వ్యవహారంపై అనకాపల్లి జిల్లా కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ఆయన మాట్లాడారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఇచ్చిన ప్రాథమిక నివేదికను పరిశీలించి.. తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. మైనింగ్ అనుమతులు పొందిన సంస్థ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినట్టు ప్రాథమిక ఆధారాలు ఉన్నందున జరిమానా విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ స్పష్టం చేశారు. పంచదార్ల కొండ దిగువన ఉన్న శ్రీఉమా ధర్మలింగేశ్వర స్వామి వారి ఆలయం, సహజ జలధారల ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంరక్షణ చర్యలు చేపట్టాలని పవన్ సూచించారు. జలధారల రంగు మార్పుపై జాతీయ జలవిజ్ఞాన సంస్థ (చీ×ఎ) శాస్త్రవేత్తలను ఆహ్వానించాలన్నారు. జలధారల మూలాలను పరిశీలించి, సహజ ప్రవాహ సంరక్షణకు సంబంధించిన శాస్త్రీయ నివేదికలు తీసుకోవాలని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థపై జరిమానాతోపాటు పర్యావరణ పునరుద్ధరణ బాధ్యత కూడా వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచదార్ల కొండ పరిసరాలను నో మైనింగ్ జోన్‌గా ప్రకటించాలని రెవెన్యూ, మైనింగ్ శాఖలకు పవన్ సూచించారు. ఆ మైనింగ్ సంస్థకు ఇచ్చిన పర్యావరణ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించారు. శాఖలకు పవన్ సూచించారు. ఆ మైనింగ్ సంస్థకు ఇచ్చిన పర్యావరణ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించారు.

# 21 ఉద్యోగ సంఘాలతో మంత్రివర్గ ఉపసంఘం భేటీ



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలను సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నం చేస్తుందని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఉద్యోగ సంఘాలకు స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో 21 ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ఆయన నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యి, సుమారు ఐదు గంటల పాటు ఉద్యోగులు పలు అంశాలు అడిగి తెలుసుకున్నారు. 21 ఉద్యోగ సంఘాల నుంచి తెలుసుకున్న సమస్యలను క్రోడీకరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పయ్యావుల హామీ ఇచ్చారు. ప్రధానంగా వేతన సవరణ కమీషన్ ఏర్పాటు, ఐఆర్ ప్రకటన,పెండింగ్ డీఏలు, ఇతర పెండింగ్ బిల్లులు సకాలంలో చెల్లించాలనే డిమాండ్లు అన్ని ఉద్యోగ సంఘాల నుంచి వచ్చాయని వాటన్నిటినీ సీఎం దృష్టికి తీసుకువెళ్తామని మంత్రి పయ్యావుల తెలిపారు. అవి సానుకూలంగా పరిష్కారం అయ్యేలా ప్రయత్నం చేస్తామన్నారు. ఉద్యోగులు వేరు ప్రజా ప్రతినిధులు వేరు కాదని ఇరువురు కలిసి పని చేస్తేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు. ఉద్యోగులపై చేసే ఖర్చును ప్రభుత్వం భారంగా పరిగణించడం లేదని పెట్టుబడిగానే భావించడం జరుగుతోందని మంత్రి పయ్యావుల చెప్పారు. కమిటీని వెంటనే నియమించటం సహా ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు ఉద్యోగ సంఘాలు తెలిపాయి. తమ సమస్యలను మంత్రుల బృందానికి వివరించామని ఇప్పటివరకు ఐదు డీఏలు పెండింగ్ ఉన్నాయిని చెప్పామని సంఘం నేతలు వెల్లడించారు. పొరుగుసేవల సిబ్బందిని ప్రభుత్వ పథకాల్లో భాగస్వామ్యం చేయాలని ఆపివేసిన పదోన్నతులు వెంటనే అమలు చేయాలని కోరామని తెలిపారు.

**70 సమస్యలను మంత్రుల బృందానికి వివరించాం**

ఉద్యోగ సంఘాలతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం ముగిసిన అనంతరం సచివాలయ ఉద్యోగ సంఘం నేతలు మీడియాతో మాట్లాడారు. " సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయి. పీఆర్‌సీ, ఐఆర్, పెండింగ్ డీఏలపై జీవోఎంకు వివరించాం. హెచ్‌వోడీ శాఖలన్నీ ఒకే టవర్‌లో ఉండేలా చూడాలని కోరాం. ఉద్యోగుల సమస్యలను మంత్రుల బృందానికి వివరించాం. పీఆర్‌సీ కమిటీని వెంటనే నియమించాలని కోరాం. ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరాం. ఇప్పటివరకు 5 డీఏలు పెండింగ్ ఉన్నాయిని చెప్పాం. ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పాం. సరెండర్ లీవ్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరాం. మా డిమాండ్లపై రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరాం. ఆరోగ్య కార్డులపై ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత ఇవ్వడం లేదు. పొరుగుసేవల సిబ్బందిని ప్రభుత్వ పథకాల్లో భాగస్వామ్యం చేయాలి. పొరుగుసేవల సిబ్బంది వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచాలి. ఆపివేసిన పదోన్నతులు వెంటనే అమలు చేయాలని, సీపీఎస్‌పైనా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరాం. మాకున్న 70 సమస్యలను మంత్రుల బృందానికి వివరించాం. ఈ వారంలోనే సీఎంకు నివేదిక ఇస్తామని మంత్రులు చెప్పారు. ముఖ్యమైన డిమాండ్లపై వెంటనే నిర్ణయం తీసుకోవాలి. ఇప్పటికే ఆలస్యమైంది, ఇక జాప్యం చేయవద్దని కోరాం" అని సచివాలయ ఉద్యోగ సంఘం నేతలు మాట్లాడారు.

**4 వేల కొత్త బస్సులను ఆర్టీసీ ద్వారానే కొనుగోలు చేయాలి**

మరోవైపు ఉద్యోగుల డిమాండ్లపై మంత్రుల కమిటీకి ఆర్టీసీ ఐకాస మెమోరాండం ఇచ్చింది. మంత్రుల కమిటీ భేటీలో ఆర్టీసీ ఉద్యోగ సంఘాల ఐకాస కన్వీనర్లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, " ఉద్యోగుల పెండింగ్ ఆర్థిక బకాయిలన్నింటినీ తక్షణమే చెల్లించాలి. వేతన సవరణ అంశాన్ని వెంటనే పరిష్కరించాలి. డీఏ బకాయిలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయాలి. రిటైర్డ్ ఉద్యోగుల గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి. ఆర్టీసీలో ఖాళీ పోస్టులను శాశ్వత నియామకాల ద్వారా భర్తీ చేయాలి. 4 వేల కొత్త బస్సులను ఆర్టీసీ ద్వారానే కొనుగోలు చేయాలి. స్త్రీశక్తి పథకం కింద ప్రతి నెలా రూ.350 కోట్లు పూర్తిగా చెల్లించాలి. విద్యుత్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించే విధానాన్ని రద్దు చేయాలి. సిబ్బందిపై పెరుగుతున్న దాడులు అరికట్టించేలా కఠిన చర్యలు తీసుకోవాలి. బదిలీలలో ఆర్టీసీ ఉద్యోగులకు బ్యాన్ లేకుండా పాత పద్ధతిలోనే కొనసాగాలి. ప్రభుత్వ స్పందనను బట్టి ఈనెల 30న కార్యాచరణ ప్రకటిస్తాం" అని ఆర్టీసీ ఐకాస కన్వీనర్లు స్పష్టం చేశారు. అరికట్టించేలా కఠిన చర్యలు తీసుకోవాలి. బదిలీలలో ఆర్టీసీ ఉద్యోగులకు బ్యాన్ లేకుండా పాత పద్ధతిలోనే కొనసాగాలి. ప్రభుత్వ స్పందనను బట్టి ఈనెల 30న కార్యాచరణ ప్రకటిస్తాం" అని ఆర్టీసీ ఐకాస కన్వీనర్లు స్పష్టం చేశారు.

# 'మంగళగిరి అభివృద్ధి ఆగదు'

రాష్ట్రానికి బడ్జెట్ కొరత ఉన్నప్పటికీ మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎట్టి పరిస్థితుల్లోనూ బ్రేక్ పడదని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. మంగళగిరిలో నివసిస్తున్న పేదలకు 'మన ఇల్లు మన లోకేశ్' కార్యక్రమం ద్వారా వరుసగా రెండోరోజు శాశ్వత ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పేదలకు బట్టలు పెట్టి మరీ పసుపు, కుంకుమలతో ఈ పట్టాలను లబ్ధిదారులకు మంత్రి స్వయంగా అందజేశారు. అటవీ, కొండవాలు వాసులకు శాశ్వత హక్కు : మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా కొండవాలు ప్రాంతాలు, అటవీ భూముల్లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారికి శాశ్వత నివాస హక్కులు కల్పించే దిశగా మంత్రి లోకేశ్ చొరవ తీసుకున్నారు. మంగళగిరిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మన ఇల్లు మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా రెండోరోజు 3 వేల మంది పేదలకు ఇంటి పట్టాలను అందజేశారు. దశాబ్దాల తర్వాత తమకు శాశ్వత ఇంటి పట్టా అందుకోవడంతో పేదలు, మహిళల హర్షానికి అవధులు లేకుండా పోయాయి. లోకేశ్ చొరవతో తమ ఇబ్బందులు శాశ్వతంగా తొలగిపోతాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఇళ్ల పట్టాల పంపిణీ ప్రక్రియలో అధికారులు, నాయకులు ఎంతో చిత్తశుద్ధితో



పనిచేశారని మంత్రి లోకేశ్ ప్రశంసించారు. లబ్ధిదారుల ఎంపిక, కొలతలు వేయడం తదితర విషయాల్లో ఎక్కడా ఎలాంటి ఆరోపణలు లేకుండా పారదర్శకంగా వ్యవహరించామని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన నాయకులు కనీసం ఒక గ్లాసు మంచినీళ్లు కూడా తాగకుండా, అవినీతికి తావులేకుండా ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకే, ఆడపడుచులకు బట్టలు పెట్టి గౌరవంగా పట్టాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం బడ్జెట్ కొరత తీవ్రంగా ఉందని మంత్రి లోకేశ్ అన్నారు. అయినప్పటికీ మంగళగిరి అభివృద్ధి ఏమాత్రం ఆగదని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అవసరమైతే సీఎం చంద్రబాబుతో సైతం గొడవ పడుతున్నానని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం వద్ద నిధులు లేకపోయినా, తనకు తెలిసిన మిత్రులు, కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులను కోరి, వారి సీఎస్‌ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల ద్వారా మంగళగిరిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. పట్టా తీసుకునేందుకు ఓ వృద్ధురాలు వేదిక వద్దకు రాగా, ఆమె పైకి ఎక్కలేకపోయారు. అది గమనించిన మంత్రి లోకేశ్ వెంటనే స్పందించారు. వేదిక పైనుంచి నేరుగా కిందకు దిగి, వృద్ధురాలి వద్దకే వెళ్లి స్వయంగా ఇంటి పట్టా అందజేశారు. ఆ వృద్ధురాలి ఆప్యాయంగా పలకరించి, ఆమె నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. అలాగే, అక్కడికి వచ్చిన చిన్నపిల్లలతో మంత్రి లోకేశ్ ఎంతో సరదాగా గడిపారు. వారిని ఆటపట్టించారు. "కిందటి విడతలో 3000 ఇళ్ల పట్టాలు ఇచ్చాం. ఈరోజు రెండో విడత కింద ఇంకొక 3000 ఇంటి పట్టాలు మేం అందజేస్తున్నాం. పట్టాలు అందించే కార్యక్రమం చాలా కఠినమైంది. అధికారులు మీ గడప తొక్కారు. అధికారులే కాదు మా నాయకులు అందరూ కూడా వెళ్లమని చెప్పా. ఎందుకంటే మీకు కొన్ని అపోహలు ఉంటాయి. కొలతలు ఎందుకు వేస్తున్నారు, దీని వల్ల ఏమవుతుంది అని ఒక భయం కూడా ఉండొచ్చు. ఆ భయం పోగొట్టాలనే ఉద్దేశ్యంతో, వేదిక పైన ఉన్న నాయకులందరినీ అధికారులతో అనుసంధానమై మీ దగ్గరికి రమ్మన్నా. కూడా ఉండొచ్చు. ఆ భయం పోగొట్టాలనే ఉద్దేశ్యంతో, వేదిక పైన ఉన్న నాయకులందరినీ అధికారులతో అనుసంధానమై మీ దగ్గరికి రమ్మన్నా.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీకి ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడిని ప్రధాని పరిచయం చేసిన సీఎం ఈయనే స్థానిక ఎంపీ అని చెప్పారు. అప్పలనాయుడు తనకు తెలుసని ఆయన రోజూ సైకిల్‌పై పార్లమెంట్‌కు వస్తారని ప్రధాని చెప్పారు. తాజా రాజకీయ పరిస్థితులపైనా ప్రధాని, సీఎం మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. గంగా, కావేరి నదుల అనుసంధానంపైనా మోదీ, చంద్రబాబు చర్చించినట్లు సమాచారం. సీఎంతో పాటు కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, ఎంపీలు శ్రీకృష్ణదేవరాయలు, అప్పలనాయుడు ప్రదానిని కలిశారు.

**పోలవరం, జల్‌జీవన్ మిషన్‌పై చర్చ:**

కేంద్రమంత్రి సీఆర్.పాటిల్‌తోనూ చంద్రబాబు సమావేశమయ్యారు. పోలవరం, జల్‌జీవన్ మిషన్‌పై ఇరువురు చర్చించారు. పోలవరం సందర్శనకు రావాలని సీఎం పాటిల్‌ను కోరారు. ప్రాజెక్ట్ వర్క్ స్టాప్ ఆర్డర్‌ను పూర్తిగా ఎత్తివేసేలా చూడాలని సీఎం కోరారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరించాలని అన్నారు. పోలవరం – నల్లమల సాగర్ ప్రాజెక్ట్ ప్రతిపాదనల పురోగతిపై చర్చించారు. గోదావరి, కావేరి నదుల అనుసంధానంపైనా ఇరువురి మధ్య చర్చ జరిగింది. పోలవరం–బనకచర్ల వల్లే కావేరి అనుసంధానం ఆలోచన వచ్చిందని కేంద్ర అధికారులు చెప్పారు.

బనకచర్ల–కావేరి అనుసంధానంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. సముద్రంలోకి వృథాగా పోయే నీటిని వాడుకోవడం మంచిదని సీఎం అన్నారు. గోదావరి నుంచి శ్రీశైలానికి తెస్తే మహారాష్ట్ర వాటా అడుగుతుందేమోనని అధికారులు అడగ్గా నీటిని అందరూ సమానంగా తీసుకుంటే నష్టం ఏముందని సీఎం అన్నారు. శ్రీశైలం నుంచి గ్రావిటీతోనే కావేరికి నీళ్లు చేరుకుంటాయని స్పష్టం చేశారు. గ్రావిటీతో చేరుకుంటే ఖర్చు కూడా బాగా తగ్గుతుందని పాటిల్ అన్నారు. శ్రీశైలం నుంచి కాకుంటే బనకచర్ల నుంచి అనుసంధానించడంపై చర్చించాలని సీఎం సూచించారు. అయితే శ్రీశైలం కంటే బనకచర్ల నుంచే తమకు సులువని జలశక్తి శాఖ అధికారులు బదులిచ్చారు. పోలవరం ప్రాజెక్టు త్వరలోనే పూర్తవుతుందన్న సీఎం గోదావరి–కావేరి అనుసంధానంలో భారం తగ్గుతుందని చెప్పారు.

**భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేక భేటీ**

పోలవరం కాలువను శ్రీకాకుళం వరకు తీసుకెళ్లడాన్ని పరిశీలించాలని సీఎం సీఆర్ పాటిల్‌ను కోరారు. మహానది–వంశధార అనుసంధానంలో శ్రీకాకుళం ఉంటుందని కేంద్ర అధికారులు బదులిచ్చారు. గోదావరి–కావేరి అనుసంధానంపై మిగతా రాష్ట్రాలనూ ఒప్పించాలని సీఎం కోరారు. భాగస్వామ్య రాష్ట్రాల సీఎంలతో భేటీ ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్న పాటిల్ 3 వారాల్లోనే సమావేశం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని చెప్పారు. సముద్రంలోకి నీరు వృథాగా పోవడం కంటే ఉపయోగించుకుంటే మంచిదన్న సీఎం ఈ అంశంపై జలశక్తి శాఖ ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాలు, భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేక భేటీ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రాల ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలే ముఖ్యమన్నారు. చంద్రబాబు చేసిన అన్ని రాష్ట్రాలతో భేటీ ప్రతిపాదనను పాటిల్ అంగీకరించారు. కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, మనోహర్ లాల్ ఖట్టర్‌తోనూ సీఎం విడివిడిగా సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై పీయూష్ గోయల్‌కు వినతులు అందించారు. మనోహర్ లాల్ ఖట్టర్‌తో సీఎం భేటీలో రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

కుమారుడు ఆరవ్ వర్మ ద్విచక్ర వాహనం నడుపుతూ రోడ్డు ప్రమాదానికి గురి చేశాడు. ఆరవ్ వర్మ నడుపుతున్న బైక్ ఢీకొని దానయ్య అనే గొర్రెల కాపరి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ యాక్సిడెంట్ కేసులో తన కుమారుడిని రక్షించుకునేందుకు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు తన పలుకుబడితో పెద్ద కుట్ర పన్నారు. పోలీసుల విచారణను పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు.

**కొడుకుకు బదులుగా మరొకరిని**

ఈ కేసు నుంచి ఆరవ్ వర్మను చాకచక్యంగా తప్పించారు. తన కొడుకుకు బదులుగా సిద్ధార్థ త్యాడి అనే మరో అమాయక యువకుడిని బలిపశువును చేశారు. యాక్సిడెంట్ చేసింది సిద్ధార్థ త్యాడి అని నమ్మించి, అతడిని జైలుకు పంపాలని చూశారు. అంతేకాకుండా, ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనాన్ని కూడా పోలీసులకు దొరకకుండా దాచేశారు. పోలీసులకు చిక్కకుండా నేరాన్ని కప్పిపుచ్చేందుకు సాక్ష్యాలను మాయం చేశారు.

**కటకటాల వెనక్కి**

మృతుడు దానయ్య కుటుంబాన్ని సైతం సీదిరి అప్పలరాజు ప్రలోభాలకు గురి చేశారు. డబ్బులు, ఉద్యోగం ఆశ చూపి కేసును మూసివేసేందుకు ప్రయత్నించారు. ఈ వ్యవహారం అంతా పోలీసుల దర్యాప్తులో బట్టబయలు కావడంతో పోలీసులు తీవ్రంగా పరిగణించారు. సాక్ష్యాధారాలు తారుమారు చేయడం, నేరాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేయడం, బాధిత కుటుంబాన్ని ప్రలోభపెట్టడం వంటి అభియోగాలపై అప్పలరాజుపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే ఆయనను అరెస్టు చేసి తీసుకెళ్లారు. కాగా, రోడ్డు ప్రమాదానికి కారణమైన సీదిరి కుమారుడు ఆరవ్ వర్మ ఇప్పటికే రిమాండ్‌లో ఉన్నాడు.

## 22-ఏ నిబంధన సరళీకృతం చేస్తూ కొత్త జీవో

-మొదటిపేజీ తరువాయి

రైతులు, సామాన్య ప్రజలు తమ భూములు విక్రయించడానికి, తనఖా పెట్టుకోవడానికి, బదిలీ




చేసేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడమే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి వెల్లడించారు. సీలింగ్ భూములు అన్యాక్రాంతం కాకుండా 22ఏ నిబంధనలు ఉంటాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. '22ఏ నిర్వహణ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ పరిధిలో ఉంటుంది. వ్యవసాయ భూములకు వెబ్ ల్యాండ్ మాత్రమే ఉంటుంది. ఏ విధమైన మాన్యువల్ ఎంట్రీలు ఉండవు. గ్రామకంఠం, పట్టా భూములను నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చకూడదు. 18.06.1954 కంటే ముందు అసైన్ చేసిన అన్ని భూములు నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగిస్తున్నాం. కొత్త ఉత్తర్వులు జారీ ఆయిన 90రోజుల్లోపు సాఫ్ట్‌వేర్‌లో మార్పులు ఐజీఆర్ఎస్, సీసీఎల్ఏ చేయాలి. తన భూమి ప్రభుత్వ భూమి కాదని నిరూపించుకోవాల్సిన బాధ్యత పౌరులపైన, భూ యజమానులపైన ఉంది.'

**30 రోజుల గడువుతో నోటీసు**

దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఏ అధికారి చర్య కారణంగా భూ యజమాని హక్కులకు భంగం కలిగితే దానికి ఆ అధికారినే బాధ్యుడుగా భావించి తదుపరి చర్యలు తీసుకుంటారని తెలిపారు. 22ఏ జాబితాలో పెట్టాలని ప్రతిపాదించిన ప్రతి ఫైల్?కు సంబంధించిన సమాచారం, ఆ ఫైల్? ఎక్కడుంది, ఆ ఫైల్? పరిస్థితి ఏంటి అనేది తెలుసుకునే అవకాశం ప్రజలకు ఉండేలా పబ్లిక్? ఇన్?క్లూజన్? రిజిస్టర్?ను కూడా ఐజీఆర్ఎస్ నిర్వహిస్తుందని తెలిపారు. ఏదైనా భూమి వెనువెంటనే అన్యాక్రాంతం కాబోతుందనే సమాచారం ఉండి దానిని ఎమర్జెన్సీగా 22ఏ జాబితాలో పెట్టాలంటే 60 రోజుల్లోపే పూర్తి చేయాలని తెలిపారు.ఈ లోపు సంబంధిత పౌరుడికి 30 రోజుల గడువుతో నోటీసు ఇవ్వాలని స్పష్టం చేశారు. అరవై రోజుల్లోగా ఎమర్జెన్సీ కేటగిరి కింద 22ఏ జాబితాలో చేర్చలేకపోతే ఆ భూమి పట్టా భూమిగానే ఉండిపోతుందన్నారు. కాబోతుందనే సమాచారం ఉండి దానిని ఎమర్జెన్సీగా 22ఏ జాబితాలో పెట్టాలంటే 60 రోజుల్లోపే పూర్తి చేయాలని తెలిపారు.ఈ లోపు సంబంధిత పౌరుడికి 30 రోజుల గడువుతో నోటీసు ఇవ్వాలని స్పష్టం చేశారు. అరవై రోజుల్లోగా ఎమర్జెన్సీ కేటగిరి కింద 22ఏ జాబితాలో చేర్చలేకపోతే ఆ భూమి పట్టా భూమిగానే ఉండిపోతుందన్నారు.

# విజయ వంతంగా భాగవత సప్తహ పరనం



సింహాద్రిపురం కదిలించే వార్త జూలై 22

సింహాద్రిపురం మండలం ముసల రెడ్డిపల్లి శ్రీ సీతారాముల ఆలయం లో. బుదవారం 2 వ రోజు విజయ వంతంగా సాగుతున్నభాగవత సప్తహ పరనం శ్రీ బమ్మెర పోతన దంతలపల్లి శాఖ భాగవత భక్త సమాజంనిర్వ హన లో దాతలసహ కారంలతో దిగ్విజయ వంతంగా భాగవతసప్తహ పరనం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఉదయస్థమానా సీతారాముల వారికి విశేష పూజలు అభిషేకాలు ప్రత్యేక అలంకారంలో స్వామివారు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగవతసప్తహ ప్రముఖులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు

## - ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన మణికంఠుడు



పులివెందుల అర్బన్ కదిలించే వార్త జులై 22

పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమ ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనా మావళి ,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు. ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధారెడ్డి మృతి పట్ల ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దిగ్భ్రాంతి



పులివెందుల కదిలించే వార్త జులై 22 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్లచెరువుపల్లి సిద్ధారెడ్డి అకాల మరణం పట్ల కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.?మంగళవారం రాత్రి సిద్ధారెడ్డి ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్త తెలుసుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సిద్ధారెడ్డి మృతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూసిద్ధారెడ్డి పార్టీకి అందించిన సేవలు మరవరానివని, ఆయన మృతి వైఎస్సార్‌సీపీకి తీరని లోటని పేర్కొన్నారు.?నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.?ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, శోకసంద్రంలో ఉన్న సిద్ధారెడ్డి కుటుంబ సభ్యులకు ఎంపీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అంగన్వాడీ కేంద్రాలకు వంట సామాగ్రి పంపిణీ

## - ఇన్‌చార్జ్ సీడీపీఓ మాబున్ని



పులివెందుల కదిలించే వార్త జూలై 22:

పులివెందుల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు వంట సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లు ఇన్‌చార్జ్ సీడీపీఓ మాబున్ని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ప్రభుత్వం ఇండక్షన్ స్టవ్‌లు,కుక్కర్లను మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలోఫేజ్ – 1 కింద 98 కుక్కర్లు, స్టవ్‌లు,ఫేజ్ – 2 కింద 115 కుక్కర్లు, స్టవ్‌లు,?మొత్తం 213 అంగన్వాడీ కేంద్రాలకు ఈ పరికరాలు మంజూరయ్యాయని తెలిపారు.?గతంలోనే ఫేజ్ – 1 కింద కేటాయించిన సామాగ్రిని పంపిణీ చేయగా, ప్రస్తుతం ఫేజ్ – 2 కింద వచ్చిన 115 కుక్కర్లు, స్టవ్‌లను అంగన్వాడీ కార్యకర్తలకు అందజేస్తున్నట్లు ఆమె వివరించారు. ఇండక్షన్ స్టవ్‌ల వాడకం వల్ల అంగన్వాడీ కేంద్రాల్లో ఇకపై కట్టెల పొయ్యి పొగ లేదా గ్యాస్ సిలిండర్ల కొరత సమస్యలు ఉండవన్నారు. ఈ కేంద్రాలకు వచ్చే విద్యుత్ ఛార్జీల (కరెంట్ బిల్లు) మొత్తాన్ని ప్రభుత్వమే స్వయంగా చెల్లిస్తుందని సీడీపీఓ స్పష్టం చేశారు.?ఈ నిర్ణయం వల్ల అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణులకు వేగంగా, శుభ్రమైన వాతావరణం లో వంట వండి వడ్డించడానికి వీలు కలుగుతుందని అధికారులు వెల్లడించారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు దిశానిర్దేశం

## - పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి




పులివెందుల కదిలించే వార్త జూలై 22

అధిష్టానం ఇచ్చిన 45 రోజుల ప్రోగ్రామ్‌ను గ్రామ స్థాయి లీడర్లు అందరూ బాధ్యతగా అమలు చేయాలని, ప్రతి ఇంటికి వెళ్లి తల్లికి వందనం, పెంచిన పెన్షన్ల గురించి,కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలతో మాట్లాడి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సూచించారు. పార్టీ కోసం కార్యకర్తలు పడుతున్న కష్టాన్ని గుర్తించి, వారి పట్ల తాను రుణపడి ఉన్నానని కృతజ్ఞతలు తెలిపారు. పదవుల పంపకాల్లో వచ్చే అసంతృప్తి సహజమేనని, కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ బి ఎల్ ఎ లు అద్భుతంగా పని చేసి నియోజకవర్గంలో దాదాపు 30,000 తప్పుడు ఓట్లను గుర్తించారని ప్రశంసించారు. స్థానికంగా ఉండే ఓటర్లే సరైన నిర్ణయం తీసుకుంటారని, ఓట్ల నమోదు మరియు తొలగింపు ప్రక్రియపై శ్రద్ధ వహించాలని తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే కలెక్టర్ పులివెందులలో వరుసగా నాలుగు వారాల పాటు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి, పెండింగ్ లో ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. అడుక్కుంటే ఏదీ రాదని, మన సత్తా మనం నిరూపించుకోవాలని క్యాడర్ కు దిశానిర్దేశం చేశారు. అక్టోబర్‌లో జరగనున్న ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీని గెలుచుకుంటే పదవులు, పవర్ వాటంతట అవే వస్తాయని ఉద్ఘాటించారు. ఉపాధి హామీ పథకం కింద నోటిఫైడ్ పనులతో పాటు గ్రావెల్ రోడ్లు కూడా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్ నుండి పార్టీ క్యాడర్ కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నామని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు కష్టపడటం వల్లే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఈ ఐదేళ్లు దాన్ని అనుభవించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని ధైర్యం చెప్పారు. క్యాడర్ కు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, కౌన్సిలర్ వంటి పదవులు ఇప్పించి గెలిపించుకునే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.

# యువత తెలుసుకో- గంజాయి మత్తుతో బతుకు చిత్తు

## - జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్




పులివెందుల, కదిలించే వార్త జూలై 22:

గంజాయి వంటి మాదక ద్రవ్యాల బారిన పడితే యువత భవిష్యత్తు అంధకారమవుతుందని, మత్తు పదార్థాల వ్యసనం వ్యక్తిగత జీవితాలను, కుటుంబాలను, సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ హెచ్చరించారు. బుధవారంజిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పులివెందుల పర్యటన లో భాగంగా నిర్వహించిన మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కలెక్టర్‌ను కలిసి గంజాయి నిర్మూలనకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల యువతలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువత చదువు, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలను కోల్పోయి జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాల వల్ల నేరప్రవృత్తి, కుటుంబ కలహాలు, ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. యువత తమ శక్తి, సామర్థ్యాలను సానుకూల దిశగా మలుచుకుని విద్య, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై నిరంతరం పర్యవేక్షణ ఉంచి, మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను అభినందిస్తూ, సమాజంలో మంచి మార్పు తీసుకురావడంలో ఇటువంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. "యువత తెలుసుకో... గంజాయి మత్తుతో బతుకు చిత్తు అవుతుంది. మత్తుకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోండి" అని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల్లో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి యువతను చైతన్యవంతం చేస్తామని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి దేశాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యా శాఖ అధికారి షంషుద్దీన్, డి ఆర్ డి ఏ పీడీ రాజ్యలక్ష్మి,ఎస్ ఎస్ ఏ ఏ పీడీ అనురాధ,మండల విద్యా శాఖ అధికారులు చంద్రశేఖర్ రావు, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలి

## - పులివెందుల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం
## - అభివృద్ధి, సంక్షేమం ప్రతి ఇంటికీ చేరవేసే లక్ష్యంతో "డోర్ టు డోర్ క్యాంపెయిన్"ను విజయవంతం చేయాలి
## - ప్రతి కార్యకర్త ప్రజలతో నేరుగా మమేకమై ప్రభుత్వ పనితీరును వివరించాలి
## - నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన బీటెక్ రవి






పులివెందుల కదిలించే వార్త జులై 22 పులివెందుల టీడీపీ కార్యాలయంలో పులివెందుల నియోజకవర్గ టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పులివెందుల నియోజకవర్గ పరిశీలకుడు సామాకోటిలి ఆదినారాయణలి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే లక్ష్యంతో చేపట్టిన "డోర్ టు డోర్ క్యాంపెయిన్"ను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ప్రజలతో నేరుగా మమేకమై ప్రభుత్వ పనితీరును వివరించి, పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ,ఆయా మండల ఇన్‌చార్జ్‌లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు,పాల్గొన్నారు..

# పంటల బీమా ప్రీమియం చెల్లింపునకు జూలై 24 వరకు గడువు

## - రైతులు తప్పనిసరిగా పంటలను నమోదు చేసుకోవాలి: వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి







వేంపల్లె(కదిలించే వార్త)జూలై 22: వాతావరణ ఆధారిత పంటలైన పత్తి, చెరకు, అరటి, వేరుశెనగ తదితర పంటలకు సంబంధించిన ఖరీఫ్ సీజన్ బీమా ప్రీమియం చెల్లింపునకు ఈ నెల 24వ తేదీ వరకు గడువు ఉందని వేంపల్లె మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి తెలిపారు. రైతులు గడువులోపు బీమా ప్రీమియం చెల్లించి తమ పంటలను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. బుధవారం మండలంలోని అలవలపాడు, ముతుకూరు గ్రామాల్లో నిర్వహించిన "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో ఆయన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పీఎం ఫసల్ బీమా యోజన కింద మొత్తం 12 రకాల పంటలకు బీమా సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో పీఎం ఫసల్ బీమా కింద ఎంపికైన వరి పంటకు బీమా ప్రీమియం చెల్లించేందుకు ఆగస్టు 15 వరకు, అలాగే రబీ సీజన్‌లో వరి పంటకు డిసెంబర్ 31 వరకు గడువు ఉంటుందని వివరించారు. రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా నగదు బిల్లు తీసుకోవాలని, అలాగే ఖరీఫ్‌లో సాగు చేసిన అన్ని పంటలకు ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న పంటల బీమా, నమోదు సదుపాయాలను సద్వినియోగం చేసుకుని పంటలకు రక్షణ కల్పించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు హరి ప్రసాద్ ఎంపిక

## - జమ్మూ--కాశ్మీర్‌లో జరిగే పోటీల్లో ఆంధ్ర జట్టుకు ప్రాతినిధ్యం



వేంపల్లె(కదిలించే వార్త )జూలై 22:

ఇండియా కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జమ్మూ తావి (జమ్మూ & కాశ్మీర్)లో ఈ నెల 24 నుంచి 26 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు స్థానిక కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఏ. హరి ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉష శ్రీ తెలిపారు. హరి ప్రసాద్ జాతీయ స్థాయిలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడం కళాశాలకు గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు డాక్టర్ సతీష్, రాజారెడ్డి, హరిత, హజియా బేగం, శారీరక విద్యా సంచాల కుడు తేజేంద్రతో పాటు అధ్యాపక బృందం హరి ప్రసాద్‌ను అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి కళాశాలకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ఘన విజయం

**- రెండు ప్రథమ, ఒక ద్వితీయ బహుమతితో వేంపల్లె ఖ్యాతిని జాతీయ స్థాయికి చాటిన విద్యార్థులు**



వేంపల్లె( కదిలించే వార్త)జూలై 22:

భారతదేశ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక జాతీయ చిత్రలేఖన పోటీల్లో వేంపల్లె శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, వేంపల్లి పట్టణానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారు.పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, ప్రకృతి సంపద పరిరక్షణ అంశాలపై నిర్వహించిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 500 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఎనిమిది జిల్లాల పరిధిలో జరిగిన పోటీల్లో శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రెండు ప్రథమ, ఒక ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుని అందరి ప్రశంసలు అందుకున్నారు.పదో తరగతి విద్యార్థిని కె.ఎస్. లక్ష్మీ, తొమ్మిదో తరగతి విద్యార్థిని జి. నిత్య వసంతి ప్రథమ బహుమతులు సాధించగా, ఎనిమిదో తరగతి విద్యార్థి ఎ. జేశ్వంత్ ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు.



విజేతలకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకోరి, ఐఏఎస్ ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడంలో జాతీయ స్థాయి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొంటూ, విజేతలకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులను జాతీయ స్థాయికి తీర్చిదిద్దిన డ్రాయింగ్ ఉపాధ్యాయులు సి. గణేష్ సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు.మేనేజింగ్ డైరెక్టర్లు బి. చేతన్ రెడ్డి, బి. చైతన్య రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు కళలు, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించడం ఆనందదాయకమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని వేంపల్లి, జిల్లాకు, రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ విజేతలను ఘనంగా అభినందించారు.

# జెడ్. కొత్తపల్లెలో సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త జులై 22

కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో రేకలకుంట పంచాయతీ పరిధిలోని జెడ్. కొత్తపల్లె గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సౌజన్యంతో చేపడుతున్న క్రీడా మైదాన నిర్మాణం, ప్రధాన రహదారి నుంచి గ్రామంలోని అంతర్గత వీధి వరకు రోడ్డు కనెక్టివిటీ పనులను టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను వినియోగించడం అభినందనీయమన్నారు. గ్రామాల రూపురేఖలు మార్చేందుకు, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న రిత్విక్ ప్రాజెక్ట్స్ యాజమాన్యానికి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీలోని ఇతర గ్రామాల్లోనూ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్ర మం లో రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రతినిధులు, పార్టీ నాయకులు పెరుగు వీరయ్య, గుజ్జు రామాంజనేయులు, పుటాల శివయాదవ్, పెరుగు నాగేంద్ర, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వేంపల్లి--చాగలమర్రి జాతీయ రహదారి విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలి

**- భూసేకరణ పూర్తి చేసి ఆలస్యం లేకుండా పనులు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డా. నర్రెడ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి**

వేంపల్లె (కదిలించే వార్త )జూలై 22:

వేంపల్లె --చాగలమర్రి జాతీయ రహదారి (ఎన్‌హెచ్-440) విస్తరణ పనులను ఇకపై ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.బుధవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు, జాతీయ రహదారుల శాఖ అధికారులతో కలిసి ప్రతిపాదిత రహదారి విస్తరణ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, వేంపల్లి--వీరపునాయునిపల్లి--ఎర్రగుంట్ల--ప్రొద్దుటూరు--కొర్రపాడు--రాజుపాలెం--చాగలమర్రి మీదుగా సాగే జాతీయ రహదారి-440ను రెండు/నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2023--24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,321.02 కోట్లతో ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు.ఈ రహదారి మొత్తం పొడవు 78.95 కిలోమీటర్లు కాగా, పనుల కోసం ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. ఎన్ఎస్‌పీఆర్ కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు కాంట్రాక్టు దక్కినప్పటికీ, భూసేకరణ పూర్తికాకపోవడంతో మూడు సంవత్సరాలు గడిచినా పనులు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మొత్తం 28 గ్రామాల పరిధిలో 433 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, ఇప్పటివరకు 320 ఎకరాలు మాత్రమే భూసేకరణ జరిగిందన్నారు. కాంట్రాక్టు సంస్థ పనులు ప్రారంభించాలంటే కనీసం 90 శాతం భూసేకరణ పూర్తికావాల్సి ఉందని, అందుకు ఇంకా సుమారు 70 ఎకరాల భూసేకరణ మిగిలి ఉందని వివరించారు.జిల్లా రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి భూసేకరణ ప్రక్రియను



త్వరితగతిన పూర్తి చేసి, వేంపల్లి--చాగలమర్రి జాతీయ రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డా. తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు, బద్రి, రాఘవయ్య, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాలువ పూడికతీత పనులకు శ్రీకారం

**- మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో ప్రారంభం**

**- చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యం**



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త జులై 22

వ్యవసాయాభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నీటి సంఘం నాయకులు స్పష్టం చేశారు. మైదుకూరు శాసనసభ్యులు శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని ఎర్రంపల్లి మడేరు నుండి గొడ్లవీడు మారుతమ్మ చెరువుకు వెళ్లే కాలువ పూడికతీత పనులను మంగళవారం నీటి సంఘం చైర్మన్ లగసాని వీరయ్య, టీడీపీ నాయకులు జయరామి రెడ్డి, మేకల సుధాకర్, చిలమల నాగయ్య తో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా పూడిక పేరుకుపోవడంతో కాలువలో నీటి ప్రవాహం ఆగిపోయి, చివరి ఆయకట్టు రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ పూడికతీత పనులు పూర్తికావడం వల్ల కాలువ నీటి ప్రవాహ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని, చివరి భూములకు కూడా సకాలంలో సాగునీరు అందుతుందని పేర్కొన్నారు.రైతన్నల ముఖాల్లో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యమని, సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. కార్యక్రమంలో పలువురు రైతులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్‌పై రాజకీయాలు మానాలి.. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు తగవు

**- గాలి హరిప్రసాద్**

వేంపల్లె (కదిలించే వార్త )జూలై 22:

నీట్ పరీక్ష అంశంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆందోళనలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవేనని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ విమర్శించారు. వేంపల్లిలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు తమ ప్రతిభ, కృషి ఆధారంగా వైద్య విద్యలో ప్రవేశాలు పొందేందుకు నీట్ ఒక పారదర్శకమైన, ఏకీకృత పరీక్షా విధానంగా కొనసాగుతోందని పేర్కొన్నారు.పరీక్ష నిర్వహణలో ఎక్కడైనా అవకతవకలు జరిగినట్లు తేలితే కేంద్ర ప్రభుత్వం వాటిని ఏమాత్రం ఉపేక్షించదని ఇప్పటికే స్పష్టం చేసిందని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సంస్కరణలు చేపడుతోందని తెలిపారు.విద్యార్థుల సమస్యలకు పరిష్కార మార్గాలు సూచించాల్సిన ప్రతిపక్షాలు, వారి భవిష్యత్తుపై అనవసర భయాందోళనలు సృష్టిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూడడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల్లో గందరగోళం కలిగించే ప్రకటనలను వెంటనే నిలిపివేయాలని బీజేపీ తరఫున కోరారు.ప్రధాన ప్రతిపక్ష నేత పార్లమెంట్‌లో చర్చలు జరగకుండా అడ్డుకుంటూనే, మరోవైపు ప్రధాని కార్యాలయం ఎదుట అదే అంశంపై పార్లమెంట్‌లో చర్చించాలని ధర్నాలు చేయడం సిగ్గుచేటని గాలి హరిప్రసాద్ అన్నారు. ఉద్యమాల పేరుతో దేశవ్యతిరేక శక్తులు రెచ్చిపోతున్నాయని ఆయన ఆరోపించారు.భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ విద్యార్థుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తుందని, పరీక్షల నిర్వహణలో



పారదర్శకత, జవాబుదారీతనం, న్యాయబద్ధతను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవి యాదవ్, ఎస్సీ మోర్చా సీనియర్ నాయకుడు ముద్ది శివకృష్ణతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 25, 26, 27 తేదీలలో ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

**- అధ్యక్ష కార్యదర్శులు జేబీసీ, సిపి**



కడప జులై.22 కదిలించే వార్త ఈనెల 25 26 27 తేదీలలో ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కడప అధ్యక్ష కార్యదర్శులు జేబీసీ, సీపీ. రమణ లు తెలిపారు.కొత్త బస్టాండ్ చెన్నై షాపింగ్ మాల్ వెనుక ఉన్న ప్రజానాట్యమండలి జిల్లా ఆఫీసులో విలేకరుల సమావేశంలో కడప అధ్యక్ష కార్యదర్శులు జెబిసి, సిపి రమణ మాట్లాడుతూ. ఈ నెలలో 25, 26, 27 తేదీలో కర్నూల్ నగరంలో మూడు రోజులపాటు వైభవంగా జరగనున్న ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కళాకారులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యుల సమక్షంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కమిటీ సభ్యులు, వరలక్ష్మి, గయాజ్అలీ, చంద్రప్రసాద్, వెంకటసుబ్బయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోమన్నూతల అరటికి ప్రపంచ మార్కెట్లో మరింత గుర్తింపుతీసుకురావాలి.

**- నూతన సాగు విధానాలను రైతులు అలవర్చుకోవాలి**

**- ఆధునిక సాగు, శాస్త్రీయ యాజమాన్యం, ఎఫ్‌పీఓల బలోపేతంతో రైతులు ముందుకు సాగాలి**

**- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

లింగాల కదిలించే జూలై 22:

కోమన్నూతల అరటి సాగు నాణ్యత, ఉత్పత్తి, మార్కెటింగ్ పరంగా దేశానికే కాకుండా ప్రపంచ స్థాయిలో ఆదర్శంగా నిలిచేలా రైతులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.పులివెందుల నియోజకవర్గ పర్యటనలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి లింగాల మండలం కోమన్నూతల గ్రామాన్ని సందర్శించి, అక్కడ విస్తారంగా సాగవుతున్న అరటి తోటలను పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి పంట సాగు, దిగుబడులు, మార్కెటింగ్, ఎగుమతి అవకాశాలు, ఎదురవుతున్న సవాళ్లపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలోనే విశిష్ట గుర్తింపు పొందిన కోమన్నూతల అరటి పంట జిల్లాకు గర్వకారణమని అన్నారు. ఉద్యాన పంటల అభివృద్ధిలో ఈ గ్రామం ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని, జిల్లాతో పాటు రాష్ట్ర స్థూల విలువ ఆధారిత ఉత్పత్తి (జీవీఏ)లో అరటి సాగు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.లింగాల మండలంలోని కోమన్నూతల గ్రామంలో సుమారు 1,800 మంది రైతులు 3,600 ఎకరాల్లో అరటి సాగు చేస్తున్నారని తెలిపారు. ఇక్కడ పండే అరటికి దేశీయ మార్కెట్‌తో పాటు విదేశీ మార్కెట్లలో కూడా మంచి ఆదరణ ఉందని, ఆ అవకాశాలను మరింత విస్తరించే దిశగా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు.అరటి పంటకు విలువ ఆధారిత ఉత్పత్తులు, శీతల గిడ్డంగులు, నాణ్యమైన ప్యాకేజింగ్, రవాణా, మార్కెటింగ్ సదుపాయాలు మరింత మెరుగుపడితే రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని చెప్పారు. రైతులకు మార్కెట్ ధోరణులు, నాణ్యత ప్రమాణాలు, ఎగుమతి విధానాలపై నిరంతరం అవగాహన కల్పించాలని ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు.పంట సాగులో శాస్త్రీయ యాజమాన్యాన్ని పాటించడం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సమతుల్య పోషక నిర్వహణ, అవసరానికి అనుగుణంగా పురుగుమందుల వినియోగం, పంట సంరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. సూక్ష్మ నీటి పారుదల పద్ధతులను విస్తృతంగా అమలు చేయడం ద్వారా నీటి వినియోగం తగ్గి దిగుబడులు పెరుగుతాయని వివరించారు.వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన సాగు విధానాలను రైతులు అలవర్చుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గి, నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.రైతులు వ్యక్తిగతంగా పంటను విక్రయించే విధానానికి బదులుగా సంఘటితంగా పనిచేస్తే మార్కెట్లో మరింత బలమైన స్థానం సాధించగలరని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రైతులందరూ తప్పనిసరిగా “రైతు ఉత్పత్తిదారుల సంస్థలు” (ఎఫ్‌పీఓలు)లో సభ్యులుగా చేరి సమిష్టిగా వ్యవహరించాలని సూచించారు.ఎఫ్‌పీఓల ద్వారా రైతులు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు తక్కువ ధరలకు సమకూర్చుకోవడంతో పాటు, పంటను ఒకే వేదికపై పెద్ద మొత్తంలో విక్రయించే అవకాశం లభిస్తుందని తెలిపారు. దీంతో మధ్యవర్తులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గి, రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు.ప్రస్తుతం దేశంలోనే అత్యంత విజయవంతంగా కొనసాగుతున్న మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్‌కు చెందిన “సహ్యాద్రి ఫార్మ్స్ ఎఫ్‌పీఓ” రైతుల సంఘటిత శక్తికి గొప్ప నిదర్శనమని కలెక్టర్ పేర్కొన్నారు. వేలాది మంది రైతులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన సహ్యాద్రి ఎఫ్‌పీఓ, నాణ్యమైన ఉత్పత్తులను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేస్తూ రైతుల



ఆదాయాన్ని గణనీయంగా పెంచిందని తెలిపారు. కోమన్నూతల అరటి రైతులు కూడా అదే తరహాలో సంఘటితంగా ముందుకు వచ్చి బలమైన ఎఫ్‌పీఓలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎఫ్‌పీఓల ద్వారా పంట మార్కెటింగ్, శాస్త్రీయ గ్రేడింగ్, నాణ్యమైన ప్యాకేజింగ్, శీతల నిల్వ సదుపాయాల వినియోగం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లతో ప్రత్యక్ష అనుసంధానం వంటి అంశాల్లో పురోగతి సాధించవచ్చని వివరించారు. ఈ విధంగా రైతులు ఉత్పత్తిదారులుగానే కాకుండా వ్యాపారవేత్తలుగా ఎదిగి, కోమన్నూతల అరటికి ప్రపంచ మార్కెట్లో మరింత ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి హరిప్రసాద్, ఉద్యానశాఖ సహాయ సంచాలకుడు రవిచంద్ర, ఎపిఎంఐపీ, సంబంధిత వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకంలో జిల్లాకు కొత్త దిశ

- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి
- త్వరలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు స్మార్ట్ కిచెన్ పరిధిలోకి
- పులివెందుల మండలాల్లో స్మార్ట్ కిచెన్ల పరిశీలన
- విద్యార్థులతో కలిసి భోంచేసి నాణ్యత,సుచి,రుచిని పరిశీలన





పులివెందుల అర్బన్ కదిలించే వార్త జూలై 22:

జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్మార్ట్ కిచెన్ వ్యవస్థను దశలవారీగా జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తెలిపారు. బుధవారం స్మార్ట్ కిచెన్ల పరిశీలనలో భాగంగా పులివెందుల బాలురు,బాలికల జెడ్పి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు,కిచెన్లలో ఆహార తయారీ,పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు, రవాణా,పాఠశాలలకు భోజనం చేరవేత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పులివెందులలో జిల్లా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ గత ఏడాది కడప నగర పాలక సంస్థ పరిధిలోని రెండు మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన స్మార్ట్ కిచెన్లు విజయవంతం కావడంతో ఆ అనుభవాన్ని ఆధారంగా తీసుకుని ఇప్పుడు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్మార్ట్ కిచెన్ పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.ప్రస్తుతం జిల్లాలో 20 స్మార్ట్ కిచెన్లు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని వచ్చే వారంలో మరో 13 స్మార్ట్ కిచెన్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ప్రతి స్మార్ట్ కిచెన్ పరిధిలో దశలవారీగా మరో ఒకటి లేదా రెండు పాఠశాలలను చేర్చుతూ వ్యవస్థను విస్తరిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం రోజుకు 32 వేల మందికి పైగా విద్యార్థులకు స్మార్ట్ కిచెన్లలో తయారైన పరిశుభ్రమైన,నాణ్యమైన భోజనం అందిస్తున్నామని ఈ వ్యవస్థను మరింత విస్తరించి ప్రతిరోజూ లక్ష మంది విద్యార్థులకు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ల ద్వారా భోజనం అందించే బృహత్తర కార్యక్రమాన్ని త్వరలోనే అమలు చేయనున్నట్లు వెల్లడించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక సాంకేతికత, పటిష్టమైన నిర్వహణ, నాణ్యత ప్రమాణాలతో ఈ కార్యక్రమం రాష్ట్రానికే కాక దేశానికీ ఆదర్శంగా నిలుస్తుందనే ధీమాను వ్యక్తం చేశారు.పులివెందుల మండలంలో స్మార్ట్ కిచెన్ ప్రారంభించిన పది రోజులు పూర్తయిందని సంతృప్తి కరంగా మధ్యాహ్న భోజనం అందివ్వడం జరుగుతోందన్నారు. ప్రతిరోజూ సుమారు నాలుగు వేల మంది విద్యార్థులకు భోజనం సిద్ధం చేసి సమయానికి అందిస్తున్నామని,వడ్డించే సమయానికి ఆహారం వేడిగా,రుచికరంగా, నాణ్యంగా ఉంటుందో లేదో తెలుసుకునేందుకు తానే స్వయంగా పాఠశాలలను సందర్శించి పరిశీలిస్తున్నట్లు వివరించారు.ఆహార నాణ్యత,రుచి, ఉష్ణోగ్రత, సమయపాలన,రవాణా విధానం వంటి అంశాలను నిరంతరం పరిశీలిస్తున్నామన్నారు. స్మార్ట్ కిచెన్ వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, భోజనం చేసిన ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ప్రతిరోజూ సాయంత్రం సందేశం పంపించి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రుల నుంచి వచ్చే సూచనలు,అభిప్రాయాలను విశ్లేషించి అవసరమైన మార్పులు,మెరుగుదలలు చేపడుతున్నట్లు చెప్పారు.స్మార్ట్ కిచెన్లలో మహిళా సంఘాల సభ్యులు,కిచెన్ మేనేజర్లు,వంట నిర్వాహకులు,ఆహారాన్ని రవాణా చేసే వాహనాల డ్రైవర్లు,ప్రధానోపాధ్యాయులతో మాట్లాడిన కలెక్టర్, విద్యార్థులకు ఇంటి భోజనం మాదిరిగా రుచికరమైన, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందేలా అత్యంత బాధ్యతతో పనిచేయాలని సూచించారు.మహిళా సంఘాల సమర్థ నిర్వహణ వల్లే స్మార్ట్ కిచెన్ వ్యవస్థ విజయవంతంగా కొనసాగుతోందని ప్రశంసించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధనతో పాటు బూట్లు, దుస్తులు,పాఠ్యపుస్తకాలు, ఇతర సౌకర్యాలు ఇప్పటికే ప్రభుత్వం అందిస్తోందని, ఇప్పుడు స్మార్ట్ కిచెన్ల ద్వారా రుచికరమైన, పౌష్టికాహారంతో కూడిన పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనాన్ని కూడా అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలా ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్

పులివెందులలో జెడ్పి బాలుర హై స్కూల్ లో స్మార్ట్ కిచెన్ భవనాల నిర్మాణం, ఆకర్షణీయమైన గోడ చిత్రాలు,ప్రదర్శన బోర్డులు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించిన అనంతరం, బాలికల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న తీరును,వంట నిర్వాహకులు పాటిస్తున్న పరిశుభ్రత ప్రమాణాలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి,అన్నం,కూరలు,ఇతర ఆహార పదార్థాలను స్వయంగా రుచి చూసి వాటి నాణ్యతను పరిశీలించారు.విద్యార్థులతో మమేకమై భోజనం ఎలా ఉంది? రుచిగా ఉందా? పరిశుభ్రంగా అందుతున్నదా? అని అడిగి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.దీనికి స్పందించిన విద్యార్థులు, భోజనం చాలా రుచిగా ఉందని గతంలో కంటే ఇప్పుడు మరింత నాణ్యంగా, పరిశుభ్రంగా అందుతోంది అని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య,మున్సిపల్ కమిషనర్ తనూజ,డీఈవో శంశుద్దీన్,ఎస్ఎస్ఏ పివో అనురాధా,డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు,పీఆర్ ఎస్ఈ మద్దన్న,ఏపీ సీఎన్ఎఫ్ డిపిఎం ప్రవీణ్ కుమార్,సంబంధిత శాఖల అధికారులు,మండల అభివృద్ధి అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు,కిచెన్ మేనేజర్లు, ఫుడ్ ట్రక్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# వరుణదేవర కరుణించవయ్యా

- విజయ వంతంగాసాగుతున్న విరాట పర్వ పఠనం



పులివెందుల కదిలించే వార్త జూలై 22

పులి వెందుల శ్రీ పద్మావతి సమేతకళ్యాణవెంకటరమణ స్వామిఆలయం లో బుదవారం 8 వ రోజువిజయ వంతంగాసాగుతున్న విరాట పర్వ పఠనంసకాలం లో వర్షాలుకురిసిసర్వజనులు సుఖంగా ఉండాలని లోకమంతాసుభిక్షంగా నుండుటకు మరియువరుని దేవుని అనుగ్రహం కొరకు చేసినదిలోకకల్యాణంకొరకు ఏర్పాటు చేసిన ఈకార్యక్రమం లో భక్తులు పాల్గొనివిజయ వంతం చే యాలనిశ్రీమద్భాగవత మరియు ధర్మ ప్రచార సమితి వారు కోరారు.బుదవారం 8 వ రోజు చేరుకున్న విరాట పర్వం పఠనం ప్రతిరోజూ సాయింత్రం 5 గం నుంచి6.30వరకు పఠనం జరగ నున్నదిఆగస్టు12 వరకు ఈ బృహత్తరకార్యక్రమం జరగనున్నదిఈరోజు కార్యక్రమం లో తాతి రెడ్డిపల్లి వాస వెన్నపూస నారాయణరెడ్డి పఠనంచేయగా పులివెందుల వాసివిశ్రాంత ఉపాధ్యాయులు వెంకటనారాయణ వ్యాఖ్యానం చేసారు. ఈ కార్యక్రమం.దేవస్థాన కమిటీ సబ్ కమిటీ మరియు శ్రీమద్భాగ గీత ప్రచార సమితివారు తదితరులు పాల్గొన్నారు

# దోమ పుట్టరాదు -- దోమ కుట్టరాదు

- ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల నివారణపై ఆరోగ్య అవగాహన





లింగాల కదిలించే వార్త జులై 22

వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఆరోగ్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పులివెందుల జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాజా మౌనుద్దీన్ సూచించారు.బుధవారం లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల నివారణపై ఆరోగ్య సిబ్బందితో అవగాహన నిర్వహించారు. అనంతరం బోనాల సచివాలయ పరిధిలోని ఆరోగ్య సేవలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సచివాలయాల పరిధిలో ఇంటింటా ఫీవర్, లార్వా సర్వేలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. జ్వరం కేసులు నమోదైతే వెంటనే రక్త నమూనాలు సేకరించి వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్యాధికారి డాక్టర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. నీటి నిల్వలు లేకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య మాట్లాడుతూ.. బోనాల లో జరుగుతున్న లార్వా సర్వే, ఫీవర్ సర్వే ను పరిశీలించడమైనది అని ప్రతి శుక్రవారం 'ఫ్రైడే-డ్రైడే' కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ కుసుమ కుమారి, సూపర్వైజర్ సరస్వతి, సి హెచ్ ఓ. మానస, ఆరోగ్య కార్యకర్త భారతి, ఆశా కార్యకర్తలు పుష్పాంజలి, సరళ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీవీ నగర్ పెద్ద హరిజనవాడ గంగమ్మ జాతరలో పాల్గొన్న తిరుపతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ భూమన అభినయ్ రెడ్డి



తిరుపతి రూరల్ కదిలించే వార్త 22 జూలై

తిరుపతి ఎస్టీవీ నగర్ పెద్ద హరిజనవాడలో నిర్వహిస్తున్న శ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా 13, 14 వార్డుల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు తిరుపతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ భూమన అభినయ్ రెడ్డి పాల్గొని శ్రీ గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు, స్థానిక ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని భూమన అభినయ్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొటూరు ఆంజనేయులు, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు ఇరగం అనిల్ రెడ్డి, కొటూరు శశి, మించల చందు, కొటూరు శివ, సాయి రోహిత్, ప్రేమ్ గార్లు తదితర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్స్ మరెంతో మంది విద్యార్థులకు ఆదర్శం కావాలి



కదిలించే వార్త:- రణస్థలం

షైనింగ్ స్టార్సు అవార్డు గ్రహితులు మరెంతో మంది విద్యార్థులకు ఆదర్శం కావాలని రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులు ఎక్కువశాతం షైనింగ్ స్టార్స్ అవార్డు సాధించేందుకు కృషి చేయాలని ఎచ్చర్ల శాసన సభ్యులు గౌరవ శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు ఎన్ ఈ ఆర్ కోరారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే

### షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

శ్రీకాకుళం జిల్లాలోని పదవ తరగతి, మరియు ఇంటర్ మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్ పేరుతో సన్మాన కార్యక్రమం డీఈఓ రవిబాబు గారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారి అధ్యక్షతన ఆనందమయి పంక్షన్ హాల్ లో నిర్వహించారు. ప్రతి మండలంనుంచి ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేసారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎంపిక అయిన విద్యార్థులకు మెడల్, ప్రశంసాపత్రం, 20 వేలు రూపాయలు నగదు బహుమతి (చెక్‌రూపంలో) అందించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే లు బగ్గు రమణమూర్తి,గొండు శంకరరావు,మామిడి గోవిందరావు, జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# టి.వెలమవారిపల్లిలో 'కళాజాతర'తో పోలీసుల అవగాహన కార్యక్రమం

- సైబర్ నేరాలు, డ్రగ్స్, రోడ్డు భద్రతపై ప్రజలకు చైతన్యం





వేంపల్లి(కదిలించే వార్త)జులై 22 :

కడప జిల్లా ఎస్పీ, పులివెందుల ఎస్‌డీపీఓ ఆదేశాల మేరకు వేంపల్లె సీఐ ఆధ్వర్యంలో టి.వెలమవారిపల్లి గ్రామంలో "కళాజాతర" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రజలకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, "సే నో టు డ్రగ్స్" (మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి), రోడ్డు భద్రతా నిబంధనలు, మహిళల రక్షణ కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగం, జూదం, కోడిపందేలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాల్సిన అవసరంపై విస్తృతంగా అవగాహన కల్పించారు.సైబర్ మోసాలకు సంబంధించిన ఫోన్ కాల్స్, నకిలీ లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని పోలీసులు సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని వివరించారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలపై దృష్టి సారించాలని, గ్రామాల్లో జూదం, కోడిపందేలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని వేంపల్లి సీఐ తెలిపారు.

## నరేంద్ర మోడీ, ధర్మేంద్ర ప్రధాన్ లు వెంటనే రాజీనామా చేయాలి.

- ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలగిరి శివ



కడప జూలై 22 కదిలించే వార్త

ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో ఘోరంగా విఫలమైందని బిజెపి పార్టీ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లు వెంటనే రాజీనామా చేయాలని కడప జిల్లాలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు యూత్ కాంగ్రెస్ రాష్ట ప్రధాన కార్యదర్శి పాలగిరి శివ ల డిమాండ్ చేశారు. అనంతరం వారి ఆధ్వర్యంలో ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ , కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కడప లో ఎల్ఐసి సర్కిల్ నందు,నిరసన చేసి, నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా రానున్న రోజుల్లో షర్మిలమ్మ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా నరేంద్ర మోడీ, విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలు కాలుస్తామని మామిళ్ళ బాబు మాట్లాడారు. నరేంద్ర మోడీ నీట్ పరీక్షల లో విద్యార్థుల కు జరిగిన అన్యాయం గురించి గురించి భారత దేశ యువతకు మోడీ క్షమాపణ చెప్పాలని బాబు అన్నారు. నరేంద్ర మోడీ నువ్వు నీ దొంగ బ్యాచ్ తట్ట బుట్ట సర్దుకు పోవాల్సిందే. జై కాంగ్రెస్, జై రాహుల్ గాంధీ,జై ఎన్ ఎస్ యు ఐ.జై షర్మిలమ్మ. అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ ఆస్తులను పరిరక్షిస్తాం బిజెపి జిల్లా అధ్యక్షులు జింగిటి వెంకటసుబ్బారెడ్డి



కడప జూలై 22 కదిలించే వార్త కడప నగరంలోని సి ఎస్ ఐ హైస్కూల్ నందు అన్యక్రాంతమవుతున్న ఆస్తులను పరిరక్షిస్తామని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుంచి సిఎస్ఐ హై స్కూల్ నందు చేపడుతున్న అక్రమ కట్టడాలను పరిశీలించారు. అక్కడ ఉన్న లోటుపాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్రిటిష్ కాలంలో మద్రాస్ డయాసిస్ వారికి ప్రభుత్వం స్కూల్స్ ను, హాస్పిటల్స్ ను ,వృద్ధాశ్రమం కొరకు, అనాథ పిల్లల కొరకు, సమాజంలో వెనుకబడిన వారి సంక్షేమం కొరకు కొంత భూమి ప్రభుత్వం ఇచ్చిందని ఆయన తెలిపారు. బైలా లో కూడా ఇవే అంశాలు ఉన్నాయని ,వీటికి తప్ప వేరే వాటికి ఉపయోగిస్తే ప్రభుత్వం భూములు వెనక్కి తీసుకొనే అధికారం ఉందని ఆయన తెలిపారు. సి ఎస్ ఐ ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిని ఎంక్వయిరీ చేసి, అన్నీ స్థలాలను ప్రభుత్వం గుర్తించి తగు న్యాయం చేస్తుందని ఆయన తెలిపారు. ఇక్కడ జరుగుతున్న అక్రమ కట్టడాలు నిలిపి పోతే ఉధృతంగా ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బాలకృష్ణ యాదవ్, మల్లికార్జున, వెంకటరమణ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-204



లోభో నాశయతే బుద్ధిం సంతోషో వర్ధయేత్ సుఖమ్ ।
అల్పేనాపి తుష్టచిత్తో ధనవానివ జీవతి ॥ తాత్పర్యం.

లోభం మనశ్శాంతిని దూరం చేస్తుంది.సంతృప్తి మనిషిని నిజమైన ధనవంతునిగా మారుస్తుంది.ఎంత సంపాదించినా ఆశకు అంతం ఉండదు.

ఉన్నదానితో ఆనందంగా జీవించడం గొప్ప గుణం.సంతృప్తి ఉన్న చోట అసూయ ఉండదు.మనశ్శాంతి అన్ని సంపదలకంటే గొప్పది.లోభం బంధాలను దెబ్బతీస్తుంది.

సంతోషమే నిజమైన ఐశ్వర్యం.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## బేటీ బచావో -- బేటీ పడావోతో బాలికల భవిష్యత్తుకు బాటలు

**- వేంపల్లి మండల వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు**






వేంపల్లి( కదిలించే వార్త)జులై 22:బాలికల రక్షణ, విద్య, సాధికారత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "బేటీ బచావో -- బేటీ పడావో" కార్యక్రమంలో భాగంగా వేంపల్లి మండలంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్థానిక ఉర్దూ హైస్కూల్‌తో పాటు సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ డాక్టర్ స్వర్ణలత ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ బాలికల రక్షణ, సంరక్షణ, నాణ్యమైన విద్య, చట్టబద్ధమైన హక్కులపై అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై కలిగే దుష్పరిణామాలను వివరించి, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్య ద్వారానే బాలికలు సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుభద్ర, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమాన్ని వేంపల్లి మండలంలోని అన్ని గ్రామాలు, విద్యాసంస్థల్లో దశలవారీగా నిర్వహిస్తూ బాలికల సంక్షేమం, విద్య, హక్కులపై ప్రజల్లో మరింత అవగాహన కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## అదునాతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు చేస్తాం.

**- అభివృద్ధి పనులను మరింత వేగంగా పూర్తి చేయాలి.**

**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.**



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 22 జూలై

తిరుపతిలో నగరంలోని మటన్, ఫిష్, కూరగాయలు ఒకే చోట దొరికేలా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల మటన్ మార్కెట్ లో కుళ్ళిన మాంసం దొరకడంతో పాటు చేపల మార్కెట్ లో పురుగులు పట్టిన చేపలు బయటపడటంతో జనావాసాల మధ్య మటన్ , ఫిష్ మార్కెట్ లు వద్దని ప్రజల నుంచి ఫిర్యాదులు అందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతో మంగళవారం ఉదయం అక్కరాంపల్లి వద్ద ఉన్న చెత్త సేకరణ కేంద్రం (గార్బేజ్ ట్రాన్స్ పోర్ట్ స్టేషన్) వద్ద స్మార్ట్ సిటీ కింద చేపట్టి నిలిచిపోయిన కూరగాయల మార్కెట్ నిర్మాణాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఇంచార్జీ కమిషనర్ శారదా దేవి, అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయకుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో నగర అభివృద్ధిపై సమీక్షించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి అనుమతిస్తే ఆరు నెలల్లో పూర్తి చేస్తామని స్మార్ట్ సిటీ ఈఈ రుద్రరాజు రవి ఎమ్మెల్యే కి స్పష్టం చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో జరుగుతున్న పనులను ఎస్.ఈ.శ్యాంసుందర్ వివరిస్తూ నగరంలో ఇంకా 23 కిలో మీటర్ల మేర మట్టి రోడ్లు ఉన్నట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పాతది కావడంతో తరచూ లీకేజీల సమస్య ఎదురవుతున్నట్లు చెప్పారు. కాగా మురుగునీటి డ్రైనేజీ కాలువల నిర్మాణానికి 135 కోట్ల రుణం త్వరలో మంజూరు కానున్నట్లు ఎస్.ఈ తెలిపారు. రోజు తాగునీరు అందించాలంటే ఎండి పుత్తూరు నుంచి మంగళం వరకు నిర్మించ తలపెట్టిన రెండో వాటర్ పైపు లైన్ పూర్తి చేస్తేనే సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. రెండో పైపు లైన్ పై టిటిడి పెట్టిన షరతులపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తేనే ముందుకి వెళ్లగలమని ఆయన తెలిపారు. అన్నా క్యాంటీన్లు నిర్వహణను మరింత మెరుగు పరచాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదేశించారు. ముత్యాలరెడ్డి పల్లి పరిధిలోనే ఉన్న నాలుగు అన్నా క్యాంటీన్ లలో రెండింటిని జీవకోన, ఆటో నగర్ లలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఎమ్మెల్యే ఆరణి తెలపగా నిబంధనల ప్రకారం ప్రస్తుతం ఉన్న వాటిని మార్చలేమని దాతల సాయంతో అన్నా క్యాంటీన్ నిర్మిస్తే ప్రభుత్వం సబ్సిడీ రేట్ కింద అన్నం అందిస్తుందని ఇంచార్జీ కమిషనర్ శారదా దేవి తెలిపారు. స్మార్ట్ సిటీకి వెచ్చించిన నిధుల్లో రాష్ట్ర ప్రభుత్వ వాటా వస్తే నిధుల సమస్య తలెత్తదని ఎస్.ఈ చెప్పారు. పారిశుధ్యం నిర్వహణ మరింత మెరుగు పరచాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డిని ఆదేశించారు. చెత్త సేకరణ, తరలింపు ఉదయం, మధ్యాహ్నం చేస్తున్నట్లు హెల్త్ ఆఫీసర్ తెలిపారు. క్లీనింగ్ రాత్రి పూట చేస్తున్నట్లు ఆయన చెప్పారు. 17 స్వీపింగ్ మిషన్స్ త్వరలో వస్తాయని, దీంతో నగర పరిశుభ్రత మెరుగుపడటమే కాకుండా పారిశుధ్య కార్మికులపై ఒత్తిడి తగ్గుతుందని హెల్త్ ఆఫీసర్ తెలిపారు. రెవెన్యూ వసూళ్లు 85 శాతం పైన సాధించాలని ఎమ్మెల్యే రెవిన్యూ అధికారులను ఆదేశించారు.కాగా గ్రేటర్ కార్పొరేషన్ గా తిరుపతిని మార్చే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. కార్పొరేషన్ ప్రత్యేక అధికారి అయిన కలెక్టర్ వెంకటేశ్వర్ పంచాయితీల విలీన ప్రక్రియ ను పర్యవేక్షిస్తున్నట్లు ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. కార్పొరేషన్ ఉద్యోగులు సమయ పాలనకు పెద్దపీట వేసి సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని ఫిర్యాదులు నిత్యం వస్తున్నాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. జనాభా లెక్కలు, సర్ కార్యక్రమాల్లో లేని సిబ్బంది సచివాలయాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని ఇంచార్జీ కమిషనర్ శారదా దేవి ఎమ్మెల్యేకి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, వివిధ శాఖల హెచ్ ఓ డీ లు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పథంలో ఎంపీడీఓ శారదమ్మ క్షేత్రస్థాయి తనిఖీలు

**- పారిశుద్ధ్యంపై రాజీ లేదు**

**- మీదిపెంట్లలో ఎస్‌డబ్ల్యూపీసీ, సచివాలయ పరిశీలన..**

**- ప్రజారోగ్యానికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యల హెచ్చరిక**





వేముల కదిలించే వార్త జూలై 22 : గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ఎం. శారదమ్మ అధికారులను ఆదేశించారు. బుధవారం వేముల గ్రామపంచాయతీ పరిధిలోని బోరు ప్రాంతంలో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ,ప్రజారోగ్యంతో చెలగాటం ఆడితే సహించేది లేదని, గ్రామాల్లో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడకుండా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం, విధుల పట్ల అలసత్వం ప్రదర్శించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అనంతరం మీదిపెంట్ల ఎస్ డబ్ల్యూ పీ సీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆమె,పంచాయతీ అభివృద్ధి అధికారి రమాంజనేయమ్మ, పారిశుద్ధ్య కార్మికులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రతిరోజూ తడి చెత్తను తప్పనిసరిగా సేకరించాలని, సేకరించిన వ్యర్థాలతో నాణ్యమైన వర్మీ కంపోస్ట్ తయారు చేసి ఆదాయ వనరుగా మలచాలని సూచించారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించే విధానాన్ని వంద శాతం అమలు చేయాలని ఆదేశించారు.తదుపరి మీదిపెంట్ల గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ, సిబ్బంది అందరూ విధి సమయంలో తప్పనిసరిగా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, సకాలంలో అందించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. స్వచ్ఛతే ఆరోగ్యానికి మూలమని పేర్కొంటూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు, ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులు సమిష్టిగా కృషి చేయాలని ఎంపీడీఓ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీడీఓ రమాంజనేయమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

# డ్రోన్ నిఘాతో నేరాలకు చెక్.. వేంపల్లి పోలీసుల ప్రత్యేక డ్రోన్ బీట్

**- జూదం, మట్కా, బహిరంగ మద్యపానం, సంఘవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యం**





వేంపల్లె కదిలించే వార్త జులై 22 :మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు వేంపల్లి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బక్కన్నగారిపల్లి గ్రామంతో పాటు నేరాలకు అవకాశం ఉన్న ఇతర ప్రాంతాల్లో ఎస్ఐ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రోన్ బీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా డ్రోన్ కెమెరాల సహాయంతో గ్రామాల్లోని అనుమానాస్పద ప్రాంతాలు, వెలవెలబోయిన ప్రదేశాలు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలపై గగనతలం నుంచి విస్తృతంగా నిఘా నిర్వహించారు. ముఖ్యంగా జూదం (పేకాట), మట్కా, బహిరంగ మద్యపానం, ఇతర సంఘవ్యతిరేక కార్యకలాపాలను నిరోధించే దిశగా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు.ఈ సందర్భంగా వేంపల్లి ఎస్ఐ మాట్లాడుతూ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని హెచ్చరించారు.

శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అలాగే, తమ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, ప్రజల సహకారంతోనే నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎస్ఐ పేర్కొన్నారు.

# ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన నందలూరు శ్రీ సౌమ్యనాథస్వామివారి బ్రహ్మోత్సవాలు

**- జూలై 30 వరకు వాహనసేవలు -- జూలై 31న పుష్పయాగం**



తిరుమల కదిలించే వార్త 22 జూలై

నందలూరులోప్రతిరోజూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలునందలూరులోని శ్రీ సౌమ్యనాథస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఉదయం ధ్వజారోహణ మహోత్సవంతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ మధ్య ఉదయం 7.45 నుంచి 8.15 గంటల వరకు గరుడ చిహ్నంతో కూడిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించి ఉత్సవాలకు శాస్త్రోక్తంగా శ్రీకారం చుట్టారు.అనంతరం స్వామివారి ఆస్థానం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు.అంతకుముందు ఉదయం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ సౌమ్యనాథస్వామివారు, ధ్వజపటం, చక్రత్తాళ్వార్, పరివారదేవతలతో కలిసి బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడవీధుల్లో దివ్యంగా విహరించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు స్వయంగా పర్యవేక్షిస్తారనే విశ్వాసంతో ఈ ఊరేగింపును నిర్వహించడం ఆనవాయితీ.ధ్వజారోహణం ద్వారా అష్టాదశ గణాలు, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్లు ఆగమశాస్త్రాలు పేర్కొంటాయి.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి ఎ. ప్రశాంతి, ఏఈవో శ్రీ రవి, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ దిలీప్, అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ప్రతిరోజూ వాహనసేవలుబ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు, రాత్రి 7 గంటలకు శ్రీ సౌమ్యనాథస్వామివారు వివిధ దివ్య వాహనాలపై నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

వాహనసేవల వివరాలు

జూలై 22: ధ్వజారోహణం -- రాత్రి యాలి వాహనం
జూలై 23: ఉదయం పల్లకీ సేవ -- రాత్రి హంస వాహనం
జూలై 24: ఉదయం పల్లకీ సేవ -- రాత్రి సింహ వాహనం



జూలై 25: ఉదయం కల్పవృక్ష వాహనం -- రాత్రి హనుమంత వాహనం
జూలై 26: ఉదయం శేష వాహనం -- రాత్రి గరుడ వాహనం
జూలై 27: ఉదయం సూర్యప్రభ వాహనం -- రాత్రి చంద్రప్రభ వాహనం
జూలై 28: ఉదయం 10 గంటలకు ఆర్జిత కల్యాణోత్సవం -- రాత్రి గజ వాహనం
జూలై 29: ఉదయం 9 గంటలకు రథోత్సవం -- రాత్రి అశ్వ వాహనం
జూలై 30: ఉదయం చక్రస్నానం -- రాత్రి ధ్వజావరోహణం
జూలై 31: సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం

జూలై 28న ఆర్జిత కల్యాణోత్సవం

జూలై 28వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించే ఆర్జిత కల్యాణోత్సవంలో గృహస్థ దంపతులు రూ.500 టికెట్‌తో పాల్గొనవచ్చు. పాల్గొనే దంపతులకు టీటీడీ తరఫున ఒక ఉత్తరీయం, ఒక రవికెతో పాటు అన్నప్రసాదాలు అందజేయనున్నారు.ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులకు ఆధ్యాత్మికానందంబ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీతం, హరికథ, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి బీఎస్పీ శ్రేణులకు జిల్లా అధ్యక్షుడు సగిలి గుర్రప్ప పిలుపు.




కడప జూలై 22 కదిలించే వార్త

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు కడప జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు సగిలి గురప్ప ఆధ్వర్యంలో స్థానిక సంస్థల సనహ సమావేశం స్థానిక ఆర్ ఒబి గెస్ట్ హౌస్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఓబయ్య, పార్లమెంట్ ఇన్చార్జ్ డీఎస్. జయరాం హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సగిలి గురప్ప మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అన్ని స్థానాల నుండి పోటీ చేస్తుందని బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని ఎట్టి పరిస్థితుల్లో బిఎస్పీ సత్తా ఎన్నికల్లో చూపించాలని కచ్చితంగా గెలుపు దిశగా మన ప్రయాణం కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ, జిల్లా కార్యదర్శి టి. రవికుమార్, బద్వేల్ అసెంబ్లీ అధ్యక్షులు బ్రహ్మయ్య, మైదుకూరు అసెంబ్లీ అధ్యక్షులు రమేష్, కమలాపురం అసెంబ్లీ అధ్యక్షులు చంద్ర, కడప అసెంబ్లీ అధ్యక్షులు జాను, బీఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి జిల్లాలో 125 మంది జర్నలిస్టులకు రెండవ విడతగా అక్రిడిటేషన్ల జారీకి ఆమోదం.

**- మరో 3 నెలల్లో మూడో విడత అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియ**

**- ప్రజలకు, ప్రభుత్వానికి పాత్రికేయులు వారిదిగా పనిచేయాలి.**

**- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా మీడియా ద్వారా ప్రచారం చేయాలి.**

**- డిఆర్ఓ కొండయ్య**



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, జూలై 22:

శ్రీ సత్య సాయి జిల్లాలో అర్హులైన 125 మంది జర్నలిస్టులకు రెండవ విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం తెలిపిందని డిఆర్ఓ కొండయ్య తెలిపారు.బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు డిఆర్ఓ కొండయ్య అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ కొండయ్య మాట్లాడుతూ... అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ జీవో నం 84 నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.మొదటి సమావేశంలో 125 కి కమిటీ ఆమోదం తెలిపిందనన్నారు. ఇంకనూ అర్హత ఉన్న పాత్రికేయులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికి, వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి తదుపరి మూడవ సమావేశం లో అక్రిడిటేషన్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రస్తుతం 2026 - 27 సంవత్సరానికి మంజూరు కాబడిన సదరు దరఖాస్తులను డియంఎసి సభ్యులు సమన్వయ సహకారాలతో అక్రిడేషన్ మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని డిఆర్ఓ సూచించారు. ముఖ్యంగా పాత్రికేయులు సమాజానికి ప్రభుత్వానికి వారిదిగా ఉంటూ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువుగా తీసుకెళ్లే విధంగా సమాచార శాఖతో పాటు పాత్రికేయులు కృషి చేయాలన్నారు.జిల్లా అభివృద్ధిలో భాగంగా ప్రజలు పాత్రికేయులు భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాత్రికేయ రంగం ద్వారా సమాజానికి విలువైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి టి. భరత్ కుమార్ రెడ్డి, సమాచార శాఖ ఏఈఐఈ రామాంజనేయులు , ఏపీఎస్ఆర్టీసీ నుండి ఉషారాణి, భాస్కర్ డిఎమ్ంహెచ్ఓ నుండి డాక్టర్ సునీల్ సాగర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు సీనియర్ పాత్రికేయులు పుల్లయ్య, చక్రపాణి, కెవి సుబ్బయ్య,శంకరప్ప, శివకుమార్ ,గోవర్ధన్ రెడ్డి, శివరామకృష్ణ, వెంకటరమణప్ప, శివప్ప,తదితరులు పాల్గొన్నారు.



# సుమారు 7 లక్షల విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం... హౌస్ బ్రేకర్ అరెస్ట్

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, జులై 22 :జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖూా ఆదేశాల మేరకు వివరాలు వెల్లడించిన అనంతపురం నాల్గవ పట్టణ, సిసిఎస్ పోలీసులు అనంతపురం నగరంలో తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని ఫోర్త్టౌన్, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.7 లక్షల విలువ చేసే 3.14 తులాల బంగారు నగలు, 203.5 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.80 వేల నగదు, టీవీ, గ్యాస్ సిలిండర్, నాలుగు చేతి గడియారాలు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు.సి.ఐ లు మస్తాన్ , జయపాల్ రెడ్డి, ఎస్సై గోపిల కథనం ప్రకారం... స్థానిక కక్కలపల్లి కాలనీకి చెందిన బలిజ సాయి కిరణ్ (26) మద్యం, జూదం వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించేందుకు చోరీలను ఎంచుకున్నాడు. పగటిపూట తాళం వేసిన ఇళ్లను గుర్తించి, రాత్రివేళల్లో తాళాలు పగులగొట్టి బంగారం, వెండి వస్తువులను అపహరించేవాడు. ఈ ఏడాది జూన్ నెల నుంచి అనంతపురం నగరం, పరిసర ప్రాంతాల్లో మూడు చోరీలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఖూా ఆదేశాల మేరకు, అనంతపురం అర్బన్ సబ్ డివిజనల్ ఆఫీసర్ ఇన్చార్జి అదనపు ఎస్పీ మహబూబ్ బాష



పర్యవేక్షణలో సీసీఎస్ సీఐ జయపాల్ రెడ్డి, ఫోర్త్టౌన్ సీఐ ఏ.పీ. మస్తాన్, ఎస్సై గోపీల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం కేశవరెడ్డి పాఠశాల సమీపంలో నిందితుడిని అరెస్ట్ చేసింది. కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

# పలు అంశాలపై విద్యార్థుల్లో అవగాహన: జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాలు

**- పాఠశాలలు, కళాశాలల్లో పోలీసు అధికారుల విస్తృత సమావేశాలు**

**- ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం**

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, జులై 22 : జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ IPS ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు బుధవారం పలు ఉన్నత పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పోలీసు అధికారులు, నేటి యువతే దేశ భవిష్యత్తు అని పేర్కొంటూ పలు కీలక విషయాలపై దిశానిర్దేశం చేశారు: మహిళలు, పిల్లలపై నేరాల నిరోధం : విద్యార్థినులు ఈవ్ టీజింగ్, వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే స్పందించాలని సూచించారు. సురక్షిత యాప్‌లు - హెల్ప్‌లైన్‌లు : అత్యవసర సమయాల్లో డయల్ 100, శక్తి యాప్ వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చి, వాటి ప్రయోజనాలను వివరించారు. సైబర్ నేరాలు ం డ్రగ్స్ రహిత సమాజం : సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు పాటించాలని, అపరిచితులతో



వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని కోరారు. అలాగే మత్తు పదార్థాలు, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక అంశాలు ం రహదారి భద్రత : చిన్నతనంలో పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను నిరోధించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్ ను అత్యంత పారదర్శకంగా చేపడుతున్నాం..

**-: ఎలక్షన్ కమిషన్ పొడిగించిన గడువు ఈనెల 24వ తేదీతో ముగియనుంది..**

**-: డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ ఈనెల 31వ తేదీన పబ్లిష్ చేయడం జరుగుతుంది..**

**-: 31.07.2026 నుంచి 30.08.2026 వరకు క్లైయిమ్స్ మరియు అభ్యంతరాలను తెలియజేయవచ్చు..**

**-: ప్రెస్ మీట్ లో డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి, డిఆర్ఓ ఏ.మలోల**



అనంతపురం, కదిలించే వార్త, జులై 22 :

- జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ను అత్యంత పారదర్శకంగా చేపడుతున్నామని డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి మరియు డిఆర్ఓ ఏ.మలోల స్పష్టం చేశారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారులు ఓ.ఆనంద్ గారి ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి మరియు డిఆర్ఓ ఏ.మలోల ప్రెస్ మీట్ నిర్వహించారు.- ఈ సందర్భంగా డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి మరియు డిఆర్ఓ మాట్లాడుతూ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) గత నెల 15వతేదీ నుంచి బిఎల్ఓల ఇంటింటి సందర్శన జరుగుతోందని, ముందు ఈనెల 14 వరకు సమయం ఉండగా, ఈనెల 24 వరకు పొడిగించడం జరిగిందనీ అనమలిస్ వెరిఫికేషన్, మ్యాపింగ్ ప్రక్రియ జరుగుతోందని, అనంతపురం జిల్లాలో 20,38,523 ఓటర్లు ఉన్నారని, ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలు రావడం జరిగిందని, హౌస్ టు హౌస్ విజిట్‌లో ప్రతి ఒక్క ఓటరుకు ఈఎఫ్ అందజేసి, వారి దగ్గర నుంచి తిరిగి పొంది డిజిటలైజ్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జరుగుతున్నటువంటి ప్రక్రియ 24/7/2026తో ముగుస్తుందన్నారు. దాని తర్వాత ఎవరైతే డిజిటలైజ్డ్ ఫామ్ వెనక్కి వచ్చిందో వాళ్ల పేర్లతో కూడిన డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ అనేది ఈనెల 31వ తేదీన పబ్లిష్ చేయడం జరుగుతుందన్నారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ పబ్లిష్ చేసిన తర్వాత, ఆ డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్‌తో పాటు ప్రతి ఒక్క పోలింగ్ స్టేషన్ కి సంబంధించి బిఎల్ఓలు ఏ.ఎస్.డి.డి (ఆబాణణ అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్స్) జాబితా ఒకటి తయారు చేసి అందుబాటులో ఉంటుందని, ఏదైతే ఎన్యుమరేషన్ ఫామ్ వచ్చిందో అది వాళ్ల పేర్లు ఇందులో వస్తాయని, ఏవైతే ఎన్యుమరేషన్ ఫామ్ లు తిరిగి రాలేదో వాటికి ఏ.ఎస్.డి.డి లిస్ట్ సంబంధిత కారణాలతో లిస్ట్ పబ్లిష్ చేయడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితాతోపాటు ఏ.ఎస్.డి.డి లిస్ట్ మొత్తం నియోజకవర్గం వారిగా కూడా మనము తయారు చేయగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు కూడా ఆన్‌లైన్‌లో అది చేరుతుందని, ఆ జాబితా వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంటుందన్నారు.- 31.7.2026న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ పబ్లిష్ చేసిన తర్వాత ఒక నెల (30.08.2026) వరకు వీటిపైన ఎవరైనా వాళ్ల క్లైమ్స్ మరియు అభ్యంతరాలు (ూఎఱవవఝఅశీఅం) ఇవ్వవచ్చన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ పైన, అదే విధంగా ఈ ఏ.ఎస్.డి.డి లిస్ట్ పైన ఏదైనా క్లైమ్స్ మరియు అభ్యంతరాలు ఉంటే నెలరోజుల సమయంలో తెలియజేయవచ్చన్నారు. సమయం ఇచ్చిన తర్వాత వాళ్లకు నోటీస్ ఇవ్వడం, దానిపైన విచారణ చేయటం, తగు చర్య తీసుకునే దానికోసమే 31.7.2026 నుంచి రెండు నెలల (28.09.2026)వరకు సమయం ఉందన్నారు. ఈ ప్రక్రియ ఈసీఐ నిబంధనల మేరకు చేపట్టడం జరుగుతోందన్నారు. ఎస్ఐఆర్ కు సంబంధించి ఫైనల్ పబ్లికేషన్ అనేది అక్టోబర్ 3వ తేదీన రావడం జరుగుతుందన్నారు. దాంతో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి అయినట్లుగా మనం భావించాల్సి ఉంటుందన్నారు.- అనంతపురం జిల్లాలో ఇప్పటివరకు 20,38,523 ఓటర్లు ఉంటే, ఈఎఫ్ డిస్ట్రిబ్యూషన్ 100 శాతం అయిందని, డిజిటలైజ్ 18,05,465 చేయడం జరిగిందని, అంటే 88.57 శాతం ఓటర్ల ఈఎఫ్ లు అన్నీ ఆన్‌లైన్‌లో కూడా డిజిటలైజ్ చేయడం జరిగిందన్నారు. అన్‌కలెక్టబుల్ (అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్స్)కు సంబంధించి 2,33,058 (11.43శాతం) ఉందన్నారు. ఈరోజు ఈఎఫ్ లు వచ్చిన తర్వాత కూడా ఇప్పుడు మ్యాప్ చేస్తూ ఉన్నారని, ఇప్పటివరకు 16,88,660 (82.84 శాతం)మందికి మనము మ్యాపింగ్ చేయడం జరిగిందని

# ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ సంస్థ CtrlS లో పీవీకేకే ఐటీ విద్యార్థుల సత్తా -- 15 మంది ఎంపిక



అనంతపురం, విద్య, కదిలించే వార్త, జులై 22 :ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ సంస్థలలో ఒకటైన ఁఱతీశ్రీూ ఇఖుఎవత్‌వతీం ౧ాౕః నిర్వహించిన క్యాంపస్ నియామక ప్రక్రియలో పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ రోజు పీవీకేకేఐటీ ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 15 మంది విద్యార్థులు అసోసియేట్ ఇంజనీర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ.6 లక్షల వేతన ప్యాకేజీ లభించింది. '»CtrlS Data Cenవతీం నిర్వహించిన క్యాంపస్ నియామకాలలో 15 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించి, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి అత్యధిక ఎంపికలు సాధించిన కళాశాలగా PVKK Institute of Technology నిలిచింది.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ, విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అందిస్తున్న నాణ్యమైన విద్య, నిరంతర శిక్షణ ఫలితంగానే ఈ ఘన విజయం సాధ్యమైందని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, ప్లేస్‌మెంట్స్ డీన్ డా. భాను కిరణ్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ ఆఫీసర్ శ్రీమతి వహీదా, ఏవో డా. మనోహర్ రెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# సచివాలయంలో సీఎం చంద్రబాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న, వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెరిపిటి కిష్టమూర్తి



అమరావతి, కదిలించే వార్త, జులై 22 :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని సచివాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న, వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెరిపిటి కిష్టమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, వడ్డెర సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, వడ్డెర కార్పొరేషన్ నిధుల గురించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి తో చర్చించారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, తెలుగుదేశం పార్టీ చేపడుతున్న కార్యక్రమాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం 45వ డివిజన్ అధ్యక్షుడు వడ్డే పుల్లన్న కూడా పాల్గొన్నారు.

# ఆమడగూరు ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్




ఆమడగూరు, కలెక్టరేట్, కదిలించే వార్త, జూలై 22:

విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఆమడగూరు మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన తరగతి గదులను, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా ముచ్చటించి, వారి విద్యాభ్యాసం మరియు పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు.కలెక్టర్ స్వయంగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన స్థాయిని పరిశీలించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నతమైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, వంటగది పరిశుభ్రతను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని నిబంధనల ప్రకారం నాణ్యతతో అందించాలని స్పష్టం చేశారు. పాఠశాల, కళాశాల ఆవరణ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు తాగునీరు, రన్నింగ్ వాటర్ సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. విధుల్లో అలసత్వం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఆమడగూరు తహశీల్దార్ మారుతి ప్రకాష్, స్థానిక రెవెన్యూ అధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు సంబంధిత మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అమడగూరు తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




అమడగురు, కలెక్టరేట్, కదిలించే వార్త, జూలై 22:

శ్రీ సత్యసాయి జిల్లా అమడగూరు తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ గారు అకస్మాత్తుగా తనిఖీ చేశారు.కార్యాలయ నిర్వహణ, రికార్డుల భద్రత, మరియు ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.మండల నలుమూలల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీదారుల వినతులను వెంటనే పరిష్కరించాలని, సర్వీసులలో ఎలాంటి జాప్యం జరగకూడదని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.మండలంలో రీ-సర్వే ప్రగతి, భూముల రికార్డులు, మరియు మీ-సేవ ద్వారా అందుతున్న అర్జీల పురోగతిపై కలెక్టర్ ఆరా తీశారు. కార్యాలయ సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారికి అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.అనంతరం కార్యాలయ పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రత పాటించాలని అధికారులకు తగిన సూచనలు అందించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అమడగూరు తహశీల్దార్ మారుతి ప్రకాష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు (=×), మరియు ఇతర మండల స్థాయి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అమడగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్





అమడగురు, కలెక్టరేట్, కదిలించే వార్త, జూలై 22:

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అమడగూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (PHC) ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గారు పిహెచ్‌సి లోని ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్-పేషెంట్ వార్డు, లేబర్ రూమ్ మరియు మందుల నిల్వ గదిని నిశితంగా పరిశీలించారు. చికిత్స కోసం వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, ఉచితంగా పరీక్షలు, మందులు అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...**

"గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికీ జవాబుదారీతనంతో వైద్యం అందించాలి. ఆసుపత్రిలో ఎలాంటి మందుల కొరత లేకుండా చూసుకోవాలి. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి."విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మరియు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వ్యాక్సినేషన్ సేవలు సక్రమంగా అందేలా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆమడగూరు తహశీల్దార్ మారుతి ప్రకాష్, సంబంధిత అధికారులు, పిహెచ్‌సి వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సచివాలయంలో సమీక్ష.





అమరావతి, కదిలించే వార్త, జులై 22 :- ఆగస్టు 1వ తేదీన భోగాపురంలో జరగనున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా విచ్చేయనున్న నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ సహచర మంత్రివర్గ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.- ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, సమన్వయ చర్యలు, వివిధ శాఖల బాధ్యతలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710